APTEL/25/A4660

ANDHRA JANANAADU TELUGU DAILY

# ఆంధ్ర జనానాడు

తెలుగు దినపత్రిక




ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ సంపుటి : 01 సంచిక : 163 పేజీలు : 08, వెల : 1/- మంగళవారం 23 - 06 - 2026

Published From : Anantapuram, East Godavari, Kurnool, VishakaPatanam,Guntur, Prakasam, Nellore, Kadapa,Chittor



## నేడు పులివెందులకు వై.ఎస్. జగన్

- ప్రజలను నేరుగా కలవనున్న వైసీపీ అధినేత
- పులివెందులలో మూడు రోజులు పాటు పర్యటించనున్న జగన్
- నేడు సాయంత్రం పులివెందులకు చేరుకోనున్న వైసీపీ అధినేత
- నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్న జగన్

**అమరావతి :**

వైసీపీ అధినేత జగన్ నేటి నుంచి తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో - మిగతా 2 లో

# ప్రజా సమస్యల పరిష్కారంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి... జాగ్రత్తగా ఉండాలి
- కొన్ని పార్టీలు ప్రతి అంశానికి కుల, మత రంగు పులుముతున్నాయని ఆరోపణ
- ఉద్యోగులు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశం
- ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారు
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి :**

రాష్ట్రంలోని కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రతి సంఘటనకు కుల, మత రంగు పులిమి, వివాదాస్పదం చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు దుష్ప్రచారం, తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. విద్వేషాలను రెచ్చగొట్టేలా సాగుతున్న తప్పుడు ప్రచారాలను, ఘటనలను అరికట్టేందుకు అధికారులు, ఉద్యోగులు చొరవ చూపాలన్నారు. ఇటీవల జరిగిన కొన్ని నేరాలకు మానసిక సమస్యలు, మరికొన్నింటికి గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యసనం కారణమని ఆయన విశ్లేషించారు. ప్రభుత్వం పాత కేసులను సైతం పరిష్కరిస్తోందని, 2019లో జరిగిన నేరాలను ఇప్పుడు గుర్తించి నిందితులను పట్టుకుని శిక్షలు పడేలా చేస్తున్నామని తెలిపారు. తప్పు చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరనే వాస్తవాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. వాహనాల నంబర్ - మిగతా 2 లో

# ఏడు జన్మలెత్తిని తమను ఏమీ చేయలేరు



- మాజీ మంత్రి అంబటి రాంబాబు
- విజయవాడ సాయికృష్ణ ఒక క్రిమినల్ అన్నట్టుగా పవన్ మాట్లాడుతున్నారు
- పవన్ ఏం చెప్పాలనుకుంటున్నారో ఆయనకే క్లారిటీ లేదన్న అంబటి
- ఏడు జన్మలెత్తిని తమను ఏమీ చేయలేరని వ్యాఖ్య
- పవన్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబును కోరుతున్నానన్న అంబటి

**అమరావతి :**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం కేసు అంశంపై పవన్ చేస్తున్న వ్యాఖ్యలపై అంబటి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రభుత్వం బాధితులకు న్యాయం చేస్తామని చెబుతుంటే... మరోవైపు సాయికృష్ణను ఒక క్రిమినల్ అన్నట్టు పవన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జనసేన నేత సామినేని ఉదయభాను మాత్రం బాధితుడి ఇంటికి వెళ్లి పవన్ - మిగతా 2 లో



## ఢిల్లీలో ఒక నీతి.. హైదరాబాద్‌లో ఒక రీతా?

- రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీకి దాసోజు శ్రవణ్ లేఖ
- విదేశీ విధానాల్లో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాలను పాటిస్తోందన్న శ్రవణ్
- ట్రంప్ ను ప్రసన్నం చేసుకోవడానికి మోదీ దేశ గౌరవాన్ని తాకట్టు పెట్టారని కాంగ్రెస్ నేత అన్నారని వ్యాఖ్య
- తెలంగాణలో ట్రంప్ టవర్స్‌కు రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని విమర్శ

**హైదరాబాద్ :**

కాంగ్రెస్ పార్టీ విదేశీ విధానాల్లో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శిస్తూ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ లేఖ రాశారు. ఢిల్లీ వేదికగా ఏఐసీసీ చెప్పే జాతీయ, అంతర్జాతీయ సిద్ధాంతాలకు.. హైదరాబాద్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - మిగతా 2 లో

# శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేకు భారీ షాక్



- షిండే వర్గంలో చేరిన ఆరుగురు ఎంపీలు
- లోక్‌సభలో 9 నుంచి 3కి పడిపోయిన యూబీటీ బలం
- ఆపరేషన్ టైగర్ విజయవంతమైందన్న ఏక్‌నాథ్ షిండే
- అభివృద్ధి నిధుల కోసమే పార్టీ మారామంటున్న ఎంపీలు
- ఎన్నికల తర్వాత అమ్ముడుపోయారంటూ ఉద్ధవ్ ఫైర్

**ముంబై :**

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరేకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలు సోమవారం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గంలో చేరారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి షిండే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ పరిణామంతో 2022 నాటి చీలిక తర్వాత ఉద్ధవ్ పార్టీలో సంక్షోభం మరింత ముదిరినట్లయింది. షిండే వర్గంలో చేరిన వారిలో ఓంప్రకాశ్ భూపాల్‌సిన్హ, నగేష్ బాపురావ్ పాటిల్ అష్టికర్, సంజయ్ హరిబావ్ జాదవ్, సంజయ్ ఉత్తమ్ రావ్ దేశ్‌ముఖ్, భావుసాహెబ్ - మిగతా 2 లో

## బ్రిటన్ ప్రధాని పదవికి కీర్ స్టార్మర్ రాజీనామా!

- దేశ ప్రయోజనాల కోసమే నిర్ణయమని స్టార్మర్ వ్యాఖ్య
- 100 మందికిపైగా ఎంపీల నుంచి రాజీనామా డిమాండ్
- పదేళ్లలో బ్రిటన్‌కు ఏడో ప్రధాని మార్పు



2 లో

## ఏనుగు పేడతో కాఫీ.. ఒక్క కప్పు ధర రూ.4,700!

- ఏనుగు పేడ నుంచి సేకరించిన గింజలతో కాఫీ తయారీ
- 'బ్లాక్ ఐవరీ కాఫీ'గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- ఒక్క కప్పు ధర దాదాపు రూ.4,700
- కిలో ధర 2,000 డాలర్ల వరకు ఉండొచ్చు
- థాయ్‌లాండ్‌లో పరిమిత స్థాయిలో ఉత్పత్తి
- ఏనుగుల జీర్ణవ్యవస్థలో సహజ ప్రాసెసింగ్



2 లో

# లక్నో కోచింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం

- భవనంపై నుంచి దూకిన విద్యార్థులు
- మొదట 8 మంది మృతి చెందగా, ఇప్పుడు ఆ సంఖ్య 14కు పెరిగింది
- కొనసాగుతున్న సహాయక చర్యలు, పలువురికి గాయాలు
- ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి



**లక్నో :**

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో సోమవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలిగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ కమ్ గేమింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. విద్యాబోధనతో పాటు గేమింగ్ జోన్ కూడా నిర్వహిస్తున్న ఈ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా విస్తరించాయి. దట్టమైన పొగ, అగ్నికీలలు భవనాన్ని చుట్టుముట్టడంతో లోపల - మిగతా 2 లో



## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా
- ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కేటీఆర్
- మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ
- సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం

**హైదరాబాద్ :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, - మిగతా 2 లో

# హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

- ఉద్యోగులకు, విద్యార్థులకు పోలీసుల కీలక అడ్వైజరీ
- ఉద్యోగులు, విద్యార్థులు ముందుగానే ఇళ్లకు వెళ్లాలని పోలీసుల సూచన
- సాయంత్రం 3:30 నుంచే కార్యాలయాలు మూసివేయాలని విజ్ఞప్తి
- రాష్ట్రవ్యాప్తంగా జూన్ 27 వరకు వర్షాలు కురిసే అవకాశం



**హైదరాబాద్ :**

తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ, నీటి నిల్వ సమస్యలను నివారించేందుకు గాను కీలక సూచనలు జారీ చేశారు. సైబరాబాద్ పరిధిలోని కంపెనీలు, ఇతర కార్యాలయాలు, విద్యాసంస్థలు సోమవారం నుంచి సాయంత్రం 3:30 గంటల నుంచే ఉద్యోగులను, విద్యార్థులను విడతల వారీగా ఇళ్లకు పంపాలని సూచించారు. భారత వాతావరణ శాఖ కథనం ప్రకారం, రాష్ట్రంలో జూన్ 27 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో - మిగతా 2 లో

# నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఆర్డీఎస్, తుంగభద్ర జలాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఉత్తమ్ సమీక్ష
- తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్న ఉత్తమ్
- జలవివాదాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు



**హైదరాబాద్ :**

తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్రాష్ట్ర జల వివాదాలపై ఫోకస్ పెట్టింది. సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్), తుంగభద్ర డ్యామ్ పరిధిలో తెలంగాణకు రావాల్సిన కృష్ణా నదీ జలాల వాటాపై ఈ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్డీఎస్ కింద తెలంగాణకు చట్టబద్ధంగా కేటాయించిన నీటి వాటా విషయంలో ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు - మిగతా 2 లో

# సంపాదకీయం

## నిరాశలో రైతాంగం!

తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్న అంశాల్లో ఒకటి. గాలి పీడనాల్లో మార్పులు, వాతావరణ ప్రవాహాల్లో ఏర్పడిన వ్యత్యాసాలు నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు.భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, జూన్ 4 నుంచి జూన్ 15 వరకు దేశవ్యాప్తంగా సాధారణంగా 53.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, వాస్తవంగా 19.2 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో దేశవ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. గణాంకాలు మొత్తం భారతదేశానికి సంబంధించినవే అయినా, దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్యమవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది.నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది.ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది.వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు.

## నేడు పులివెందులకు వెళుతున్న జగన్

మొదటిపేజీ తరువాయి - మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. నేటి నుండి జూన్ 25 వరకు సాగే ఈ పర్యటనలో ఆయన స్థానిక నేతలతో సమీక్షలు జరపడంతో పాటు ప్రజలను నేరుగా కలవనున్నారు. నేటి సాయంత్రానికి జగన్ పులివెందులకు చేరుకుంటారు. అక్కడ ఉన్న తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అక్కడికక్కడే 'ప్రజాదర్బార్' కూడా నిర్వహించనున్నారు. పర్యటనలో భాగంగా రెండో రోజైన జూన్ 24 ఉదయం వేముల మండలం భూమయ్యగారిపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని జగన్ సందర్శించనున్నారు. ఆలయంలో జరిగే ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొంటారు. గుడి దర్శనం ముగించుకుని మధ్యాహ్నానికి మళ్లీ పులివెందుల క్యాంప్ ఆఫీస్‌కు రానున్న జగన్.. ఆ రోజు మొత్తం ప్రజలు, పార్టీ శ్రేణులతో ముఖాముఖి మాట్లాడుతారు. ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బాధితుల అర్జీలను స్వీకరిస్తారు. అనంతరం మూడు రోజుల పర్యటన ముగించుకుని జూన్ 25వ తేదీ గురువారం ఉదయం పులివెందుల నుంచి తిరుగుపయనమవుతారు.

## ఏనుగు పేడతో కాఫీ.. ఒక్క కప్పు ధర రూ.4,700!

మొదటిపేజీ తరువాయి - కాఫీ ధరే సుమారు 50 డాలర్లు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.4,700కు పైమాటే. ఈ కాఫీ ప్రత్యేకత ఏంటంటే... గింజలను ఏనుగుల జీర్ణవ్యవస్థ ద్వారా ప్రాసెస్ చేస్తారు.కాఫీ గింజలను బియ్యం, అరటిపండ్లు, ఇతర పండ్లతో కలిపి ఏనుగులకు ఆహారంగా ఇస్తారు. ఆహారం జీర్ణమయ్యే సమయంలో కాఫీ గింజలు కూడా ప్రత్యేక ప్రక్రియకు లోనవుతాయి. 15 నుంచి 17 గంటల తర్వాత ఏనుగుల మల విసర్జన నుంచి ఆ గింజలను సేకరించి శుభ్రపరుస్తారు. అనంతరం వాటిని ప్రాసెస్ చేసి కాఫీ తయారు చేస్తారు. ఈ ప్రక్రియ వల్ల కాఫీకి ప్రత్యేకమైన రుచి, సువాసన వస్తుందని కాఫీ ప్రియులు చెబుతున్నారు.ఈ కాఫీ తయారీ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతుంది. గింజల సేకరణ నుంచి ప్రాసెసింగ్ వరకు ప్రతి దశలో అధిక శ్రమ అవసరం. అలాగే ఉత్పత్తి పరిమితంగా ఉండటం కూడా ధర పెరగడానికి కారణం. కాఫీలో చాక్లెట్, నట్స్, మట్టి వాసనల మిశ్రమ రుచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏనుగుల ఆరోగ్యానికి హాని కలగకుండా ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తయారీ సంస్థలు పేర్కొంటున్నాయి.

## హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి - జూన్ 24 వరకు ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.గతంలో భారీ వర్షాల కురిసిన సమయంలో గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి, వాహనదారులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు. ఈ చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉద్యోగులందరూ ఒకేసారి కార్యాలయాల నుంచి బయటకు రావడం వల్ల కలిగే రద్దీని నివారించేందుకే ఈ అడ్వైజరీ జారీ చేసినట్లు పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం వరకు నగరంలో భారీ వర్షం నమోదు కానప్పటికీ, రానున్న రోజుల్లో వర్ష తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజలు అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు

మొదటిపేజీ తరువాయి - తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం. నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా విడిచిపెట్టను" అని అన్నారు.కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

## నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి - తీసుకుంటుందని తెలిపారు.తుంగభద్ర జలాల వినియోగంలో ఎగువ రాష్ట్రాలు (కర్ణాటక, ఏపీ) తీసుకునే ఏకపక్ష నిర్ణయాల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ట్రైబ్యునళ్లు, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అంతర్రాష్ట్ర సమావేశాల వేదికగా తెలంగాణ హక్కులను చాలా బలంగా వినిపించాలని స్పష్టం చేశారు.కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశిస్తూ.. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఈ అంతర్రాష్ట్ర జల వివాదాలపై చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

మొదటిపేజీ తరువాయి - ప్లేట్ల విషయంలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగానే నంబర్ ప్లేట్లు ఉండేలా చూడాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సాంకేతికత కీలకమని, ఈ నేపథ్యంలో క్వాంటం ఆర్క్, సెమీకండక్టర్ పార్క్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌లో క్వాంటం కంప్యూటర్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. పచ్చదనం పెంపు, పరిశుభ్రత, జల భద్రత, భూగర్భ జలాల రీఛార్జ్, నదుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కింద వచ్చే అర్జీలను సానుభూతితో పరిశీలించాలన్నారు. "సమస్య పరిష్కారం కోసం తమ దగ్గరకు వచ్చే పౌరులతో అధికారులు, ఉద్యోగులు మర్యాదగా ప్రవర్తించాలి. వారి స్థానంలో మనమే ఉంటే ఎలా ఆలోచిస్తామో అలా ఆలోచించి సేవలు అందించాలి. ఇది పరిపాలనపై ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంచుతుంది" అని ఆయన హితవు పలికారు. ఉద్యోగుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తామని, పనితీరు ఆధారంగానే బాధ్యతలు అప్పగిస్తామని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారానే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుందని, మంత్రులు, అధికారులు, ఉద్యోగులు దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక ఫైళ్ల క్లియరెన్స్ సులభమైందని, అయితే వినూత్న ఆలోచనలు లేకపోతే వ్యవస్థలు నిస్సారంగా మారతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏడు జన్మలెత్తిని తమను ఏమీ చేయలేరు



మొదటిపేజీ తరువాయి - పంపిస్తేనే వచ్చామంటున్నారని, అసలు పవన్ ఏం చెప్పాలనుకు ంటున్నారో ఆయనకే క్లారిటీ లేదన్నారు. ఈ కేసులో వాస్తవాలు బయటకు రావాలంటే 'సిట్' నాటకాలు ఆపి, సీబీఐ లేదా ఎన్ఐఏ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.వైసీపీ నేతల తాటతీస్తామంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై అంబటి తీవ్రంగా స్పందించారు. "రాజ్యాంగబద్ధమైన డిప్యూటీ సీఎం పదవిలో ఉండి మాట్లాడే భాషేనా ఇది మీ ఎమ్మెల్యే పంతం నానాజీ భాష ఎలా ఉందో చూశారా పవన్ గారూ.. మీరు ఏడు జన్మలెత్తినా మమ్మల్ని ఏమీ చేయలేరు. మీ ఉడత ఊపులకు, సొల్లు కబుర్లకు ఇక్కడెవరూ భయపడరు" అని స్పష్టం చేశారు.అలాగే 'నేను హోంమంత్రిగా లేకపోవడం మీ అదృష్టం' అని పవన్ అనడం ద్వారా ప్రస్తుతం ఉన్న హోంమంత్రి అనిత సరిగ్గా పని చేయడం లేదని ఆయనే ఒప్పుకున్నట్లయిందని... అందుకే పవన్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని తాను సీఎం చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నానని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, ముంబై దాడుల నిందితుడు కసబ్‌ను కూడా చట్టప్రకారమే శిక్షించారని అంబటి గుర్తు చేశారు. ఒకవైపు సాయికృష్ణ ఇంటికి జనసేన నేతలను పంపుతూనే.. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడైన సీఐ నాగరాజును అరెస్ట్ చేయవద్దని వెనక ఉండి ఆందోళనలు చేయించడం పవన్ దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసీమలో కాపు నేతల సమావేశంపై పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, గతంలో కులాల గురించి పవన్ మాట్లాడినట్లుగా ఈ రాష్ట్రంలో ఎవరూ మాట్లాడి ఉండరని దుయ్యబట్టారు.

## శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేకు భారీ షాక్



మొదటిపేజీ తరువాయి - రాజారామ్ వక్చౌరే, సంజయ్ దీనా పాటిల్ ఉన్నారు. వీరి చేరికతో లోక్‌సభలో యూబీటీ బలం 9 నుంచి 3కు పడిపోగా, షిండే వర్గం బలం 7 నుంచి 13కు పెరిగింది. మొత్తం 9 మంది ఎంపీల్లో ఆరుగురు (మూడింట రెండొంతుల మంది) పార్టీ మారడంతో, ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వీరు అనర్హత వేటు నుంచి తప్పించుకునే అవకాశం ఉంది.తాము పార్టీ మారడానికి గల కారణాలను అసమ్మతి ఎంపీలు వివరించారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. శివసేన (యూబీటీ)లోని సీనియర్ నేతల నుంచి తాము విమర్శలు ఎదుర్కొన్నామని నగేష్ అష్టికర్ వెల్లడించారు. తన కుటుంబానికి సంబంధించిన కోర్టు కేసు విషయంలో షిండే, ఫడ్నవీస్ ద్వారా కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చర్చలు జరిగాయని ఓంరాజే నింబాల్కర్ తెలిపారు.ఈ చేరికలపై ఏక్‌నాథ్ షిండే స్పందిస్తూ, "ఆపరేషన్ టైగర్ విజయవంతంగా పూర్తయింది" అని ప్రకటించారు. మరోవైపు, ఉద్ధవ్ థాకరే ఈ పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. ఎన్నికల తర్వాత తమ ఎంపీలు అమ్ముడుపోయారని ఆయన ఆరోపించారు. పార్టీ వీడిన ఎంపీల నియోజకవర్గాల నుంచే తన రాష్ట్రవ్యాప్త పర్యటనను ప్రారంభిస్తానని ఉద్ధవ్ ఈ సందర్భంగా ప్రకటించారు.

## లక్నో కోచింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి - ఉన్నవారు చిక్కుకుపోయారు. ప్రాణాలు కాపాడుకునే క్రమంలో కొందరు విద్యార్థులు భవనం మొదటి అంతస్తు నుంచి కిందకు దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, పోలీసు యంత్రాంగం వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి.అగ్ని ప్రమాదంలో మొదట 8 మంది మృతి చెందగా, ఇప్పుడు ఆ సంఖ్య 14కు పెరిగింది. పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం సేవలు అందించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలా అండగా నిలవాలని ఆయన సూచించారు.ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది కూలింగ్ ఆపరేషన్స్‌తో పాటు, భవనంలో ఇంకా ఎవరైనా చిక్కుకున్నారా అనే అంశంపై గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తునకు అధికారులు ఆదేశించారు. భద్రతా నిబంధనల ఉల్లంఘన ఏమైనా జరిగిందా అనే కోణంలోనూ విచారణ చేపట్టనున్నారు.

## ఢిల్లీలో ఒక నీతి.. హైదరాబాద్‌లో ఒక రీతా?



మొదటిపేజీ తరువాయి - చేస్తున్న 'రోడ్డు నాటకాలకు' అస్సలు పొంతన లేదంటూ ధ్వజమెత్తారు."గౌరవనీయులైన రాహుల్ గాంధీ గారూ.. నేను ఈ లేఖను మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి రాయడం లేదు. జాతీయ స్థాయిలో ఏఐసీసీ చెబుతున్న సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధంగా తెలంగాణలో మీ సీఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న ప్రైవేట్ ఫ్రాంచైజీ-రాజకీయాలను బట్టబయలు చేయడానికే రాస్తున్నా" అని లేఖలో శ్రవణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒకే విధమైన నిర్దిష్ట సిద్ధాంతం ఉందా, లేక రాష్ట్రాల్లో అవకాశవాదం కోసం విలువలను తాకట్టు పెడతారా అని నిలదీశారు.జూన్ 20న కాంగ్రెస్ జాతీయ ప్రతినిధి పవన్ ఖేరా విడుదల చేసిన అధికారిక ప్రకటనను శ్రవణ్ ఈ లేఖకు జతచేశారు. ఆ ప్రకటన ప్రకారం... గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం 'ఇండియా ఫస్ట్' కాకుండా 'పీఆర్ ఫస్ట్' (ప్రచారం కోసం)లా సాగిందని కాంగ్రెస్ ఆరోపించిందని శ్రవణ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవడం కోసం మన సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారని, ట్రంప్ భారత్‌ను చిన్నచూపు చూస్తూ 'ఆదేశాల భాషలో' మాట్లాడుతున్నారని, ఆయన ముందు మోదీ మోకరిల్లడం 140 కోట్ల మంది భారతీయులకు సిగ్గుచేటని ఢిల్లీలో కాంగ్రెస్ అధికారికంగా ప్రకటించిందని చెప్పారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ట్రంప్‌ను అంతలా విమర్శించిన కేవలం మూడు రోజులకే.. అంటే జూన్ 23న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే డొనాల్డ్ ట్రంప్ కోసం హైదరాబాద్‌లో రెడ్ కార్పెట్ పరుస్తున్నారని శ్రవణ్ విమర్శించారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో, యూఎస్ కాన్సులేట్ పక్కనే... కాంగ్రెస్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 'డొనాల్డ్ ట్రంప్ ఎవెన్యూ'ను అధికారికంగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోందని అన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా ఈ రాజకీయ ద్వంద్వ నీతిని మీరు ఎలా సమర్థిస్తారంటూ రాహుల్ గాంధీని శ్రవణ్ సూటిగా ప్రశ్నించారు.

## బ్రిటన్ ప్రధాని పదవికి కీర్ స్టార్మర్ రాజీనామా!



మొదటిపేజీ తరువాయి - బ్రిటన్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ (63) తన పదవికి, అధికార లేబర్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నుంచే పెరిగిన ఒత్తిడి, నాయకత్వంపై అసంతృప్తి నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.డౌనింగ్ స్ట్రీట్‌లోని అధికార నివాసం నుంచి భార్యతో కలిసి బయటకు వచ్చిన స్టార్మర్‌కు మద్దతుదారులు చప్పట్లతో వీడ్కోలు పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన దేశ ప్రయోజనాలనే ఎప్పుడూ ముందుంచానని చెప్పారు. "నేను ప్రేమించే దేశాన్ని ముందు ఉంచడానికే ప్రతి నిర్ణయం తీసుకున్నాను" అని పేర్కొన్నారు.2024 సాధారణ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించిన విషయాన్ని స్టార్మర్ గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పలు రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. ఆర్థిక వృద్ధి, వేతనాల పెరుగుదల, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల, కార్మికులు-అద్దెదారుల హక్కుల బలోపేతం వంటి అంశాలను ప్రస్తావించారు.రక్షణ వ్యయాన్ని పెంచడం, అక్రమ వలసలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం, చిన్నారుల పేదరికం తగ్గించే కార్యక్రమాలు అమలు చేయడం తమ ప్రభుత్వ ప్రధాన విజయాలని పేర్కొన్నారు.అయితే గత కొన్ని నెలలుగా స్టార్మర్ నాయకత్వంపై విమర్శలు పెరుగుతున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. పలు విధానాలపై వెనక్కి తగ్గడం, ప్రజాదరణ తగ్గడం కూడా ఆయనపై ఒత్తిడిని పెంచింది. లేబర్ పార్టీకి చెందిన 100 మందికిపైగా ఎంపీలు స్టార్మర్ రాజీనామా చేయాలని లేదా పదవి వీడే గడువును ప్రకటించాలని బహిరంగంగా డిమాండ్ చేసినట్లు సమాచారం.స్టార్మర్ వైదొలగడంతో గత పదేళ్లలో బ్రిటన్‌లో ఏడుగురు ప్రధానులు మారినట్లైంది. తరచూ నాయకత్వ మార్పులు చోటుచేసుకోవడం దేశ రాజకీయాల్లో నెలకొన్న అస్థిరతకు సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సేవలపై ఒత్తిడి, ఆర్థిక సవాళ్లు, అక్రమ వలసల వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే విమర్శలు బ్రిటన్‌లో పెరుగుతున్నాయి.

## పాక్‌కు రహస్య సమాచారం చేరవేత

**ఐఎస్ఐ స్లీపర్ సెల్ సభ్యుడు అరెస్ట్**

**బయటపడిన ఉగ్రకుట్ర**

**పాక్ ఐఎస్ఐ స్లీపర్ సెల్ సభ్యుడు ఛత్తీస్‌గఢ్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు**

**అతడి నుంచి కీలక ఆధారాలు, ఫోన్ స్వాధీనం**



ఛత్తీస్‌గఢ్‌లో పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐకి చెందిన స్లీపర్ సెల్ సభ్యుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని పంజాబ్‌కు చెందిన సేవక్ సింగ్ (23)గా గుర్తించారు. సేవక్ సింగ్ మొబైల్ కాల్ రికార్డులను పోలీసులు పరిశీలించగా, అనుమానాస్పద నంబర్లతో వీడియో కాల్స్, వాట్సాప్ చాటింగ్ జరిపినట్లు తేలింది. దీంతో పాక్ ఐఎస్ఐతో సంబంధం ఉన్న ఈ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు.పంజాబ్‌లోని తర్న్ తారన్ జిల్లాకు చెందిన సేవక్ సింగ్ గత నాలుగు నెలలుగా అకల్తారా నగరంలోని మినీ మాతా చౌక్‌లోని రాజీవ్ కేడియాకు చెందిన ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఒక బంధువు ద్వారా జేఎస్‌డబ్ల్యూ పవర్ కంపెనీలో ఉద్యోగం పొందాడు. ఆ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. జాంజ్‌గిర్ చంపాలో నేరాల పెరుగుదల, ఇతర రాష్ట్రాల నుంచి కార్మికుల రాక దృష్ట్యా అద్దెదారుల వివరాలను ధ్రువీకరించాలని ఎస్పీ విజయ్ కుమార్ పాండే స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలో అకల్తారా పోలీసులు సేవక్ సింగ్ ఉంటున్న అద్దె ఇంటికి వెళ్లారు. అతడి వివరాలను కోరారు. అప్పుడు సేవక్ సింగ్ ప్రవర్తన అనుమానాస్పదంగా అనిపించడంతో పోలీసులు అతడి మొబైల్ ఫోన్‌ను పరిశీలించారు. ఆ మొబైల్‌తో నిందితుడు అనుమానాస్పద నంబర్లతో వీడియో కాల్స్, వాట్సాప్ చాటింగ్ జరిపినట్లు వెల్లడైంది. ఈ కాల్ రికార్డులు, వీడియో సంభాషణల ఆధారంగా సేవక్ సింగ్ ఐఎస్ఐ స్లీపర్ సెల్ సభ్యుడని పోలీసులు గుర్తించి, వెంటనే అతడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. అలాగే ఈ అరెస్ట్ గురించి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)కు సమాచారం ఇచ్చారు.సేవక్ సింగ్ మొబైల్ ఫోన్‌లో ఐఎస్ఐకి సంబంధించిన అనేక కీలక వివరాలు పోలీసులకు లభించాయి. దీంతో పోలీసులు అతడ్ని మరింతగా ప్రశ్నించారు. అప్పుడు పోలీసులతో కీలక విషయాలు పంచుకున్నాడు సేవక్ సింగ్. సోషల్ మీడియాలో ఐఎస్ఐ వీడియోలు చూసిన తర్వాత ఒక నంబర్‌కు తన వివరాలు పంపానని చెప్పాడు. ఆ తర్వాత తనకు రూ.20,000 అందిందని వెల్లడించాడు. డబ్బు పంపిన వ్యక్తి తనను ప్రస్తుత లొకేషన్, ఆ ప్రాంతానికి సంబంధించిన వీడియోను పంపమని కోరాడని స్పష్టం చేశాడు. అప్పుడు తాను బిలాస్‌పూర్ జిల్లాలోని ఎన్‌టీపీసీ ప్లాంట్, జేఎస్‌డబ్ల్యూ పవర్ కంపెనీకి సంబంధించిన లొకేషన్ వివరాలు, వీడియోలను పంపానని చెప్పాడు. నిందితుడు సున్నితమైన ప్రాంతాలు, వాహనాల కదలికలు, వీడియోలు, ఛత్తీస్‌గఢ్‌లోని ప్రముఖ వ్యక్తులకు సంబంధించిన వివరాలను అనుమానాస్పద నంబర్లకు పంపాడని జాంజ్‌గిర్ చంపా ఎస్పీ విజయ్ కుమార్ పాండే పేర్కొన్నారు. ఈ స్లీపర్ సెల్ ద్వారా ఒక పెద్ద కుట్రను అమలు చేయడానికి ఐఎస్ఐ ప్లాన్ చేస్తోందని తెలిపారు. ఈ కుట్రకు సంబంధించిన ఆధారాలు నిందితుడి మొబైల్ ఫోన్‌లోని చాట్‌లలో లభించాయని వెల్లడించారు. సేవక్ సింగ్ పంజాబ్‌కు వెళ్లినప్పుడు డ్రోన్ ద్వారా ఆయుధాలు, ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన సామగ్రిని పాకిస్థాన్ నుంచి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. వీటిని లక్షిత హత్యల కోసం ఉపయోగించాలని భావించారని అన్నారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయడానికి పోలీసులు ఫోరెన్సిక్ బృందం సహాయం కూడా తీసుకున్నారని వివరించారు.జాంజ్‌గిర్ చంపా వంటి ప్రశాంతమైన జిల్లాలో పాకిస్థానీ నిఘా సంస్థకు చెందిన స్లీపర్ సెల్ సభ్యుడు పట్టుబడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అయితే జాతీయ భద్రతకు సంబంధించిన కేసు కావడంతో పోలీసులు అత్యంత అప్రమత్తతతో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి అరెస్టుకు సంబంధించిన సమాచారం భద్రతా సంస్థల అధికారులకు పోలీసులు అందించనున్నారు.

# స్కూళ్లు ప్రారంభమైనా 'విద్యాకానుక' ఇవ్వరా

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతగాని దద్దమ్మ**

**కూటమి పాలనలో అస్తవ్యస్తంగా విద్యారంగం**

**ప్రభుత్వ పాఠశాలల్లో అటకెక్కిన నాడు--నేడు పనులు**

**కార్పొరేట్ స్కూళ్లకు కొమ్ముకాస్తున్న నారా లోకేష్**

**వైఎస్ఆర్‌సీపీ యువజన, విద్యార్థి విభాగం నేతల ధ్వజం**

**అనంతపురంలో అర్ధనగ్న ప్రదర్శన..కలెక్టరేట్ ఎదుట ఆందోళన**

**విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక**







**అనంతపురం, ఆంధ్రజననాడు, జూన్ 22 :** రాష్ట్రంలో స్కూళ్లు ప్రారంభమైనా విద్యార్థులకు 'విద్యాకానుక' కిట్లు అందించలేరా? అని వైఎస్ఆర్‌సీపీ యువజన, విద్యార్థి సంఘాల నేతలు మండిపడ్డారు. చేతగాని దద్దమ్మ నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. పేద విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ముందుగా నగరంలోని సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆ తర్వాత కలెక్టరేట్ వద్ద బైఠాయించి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జేసీ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ చేతగాని దద్దమ్మ విద్యాశాఖ మంత్రిగా ఉంటే ఎలా ఉంటుందో ఈ రోజు అర్థమవుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో ఏటా విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు విద్యాకానుక కిట్ల రూపంలో నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, షూస్, సాక్స్, బెల్ట్‌లు, వర్క్‌బుక్స్, నిఘంటువులు అందేవని గుర్తు చేశారు. కానీ ఈ ఏడాది స్కూళ్లు ప్రారంభమై పది రోజులైనా విద్యాకానుక అందించలేకపోయారన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదన్న ఆలోచనతో అమ్మ ఒడి పథకం తీసుకొచ్చి ప్రతి ఏటా క్రమంగా తప్పకుండా తల్లిదండ్రుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి.. తొలి ఏడాది పథకాన్ని అమలు చేయలేదన్నారు. పైగా ఎన్నికల సమయంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.15 వేలు ఇస్తామని చెప్పి..ఇప్పుడు మాత్రం రూ.2 వేలు కోత పెడుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాడు--నేడు కింద అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. కానీ రెండేళ్లుగా స్కూళ్లలో అభివృద్ధి పనులు ఆగిపోయాయని అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా కార్పొరేట్ స్కూళ్లకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తారని, ఇప్పుడు కూడా అదే జరుగుతోందని తెలిపారు. వైఎస్ జగన్ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తే మూలన కూర్చున్న ముసలావిడ కూడా బటన్ నొక్కుతుందని అవహేళన చేసిన చంద్రబాబు.. ఇప్పుడు మాత్రం ఎందుకు బటన్ నొక్కలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ అన్ని శాఖలో వేలుపెడుతూ తన శాఖను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఫలితంగా విద్యాశాఖలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. ప్రశ్నించడానికే పార్టీ పెట్టానని చెప్పుకున్న పవన్ కళ్యాణ్.. డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండాపోతోందన్నారు. ప్యాకేజీ మాయలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యాశాఖను పట్టించుకోని నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కనీస విద్యా సామగ్రి కూడా అందించలేని ప్రభుత్వం విద్యా సంస్కరణల గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విద్యా కానుక, నాడు--నేడు, ఇంగ్లీష్ మీడియం, ఐబీ విధానం, డిజిటల్ విద్య వంటి సంస్కరణల ద్వారా ప్రభుత్వ విద్యకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కార్యక్రమాలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, సామాన్య ప్రజల సమస్యలపై స్పందిస్తానని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడు కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్య, ఉపాధి, యువత అభివృద్ధి గురించి గొప్పలు చెప్పిన పవన్ కళ్యాణ్, నేడు ప్రభుత్వ విద్య నిర్వీర్యమవుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తక్షణమే విద్యా సామగ్రి పంపిణీ చేయడంతో పాటు ట్యాబ్‌ల పంపిణీని తిరిగి ప్రారంభించాలన్నారు. ఐబీ సిలబస్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్య అందించాలని, అసంపూర్తిగా ఉన్న నాడు--నేడు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడటంలో విఫలమవుతున్న కూటమి ప్రభుత్వ వైఖరిని వైఎస్సార్సీపీ యువజన, విద్యార్థి విభాగం తీవ్రంగా ఖండిస్తోందని, విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నాయకులు దాదాఖలందర్, లోకనాథ్‌రెడ్డి, సూరి, మణికంఠ, అమర్నాథ్‌రెడ్డి, తలారి వినీత్, ఉదయ్, మైను, మసూద్, ప్రసాద్, హర్ష, రోహిత్, సుబ్బారావు, హరి, ఖాదర్, అబ్బాస్, ఓబులేసు, రాంభూపాల్, కోడూరు రాము, ఆర్య, హిద్దు, మోహన్ నాయక్, ఆకాష్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఇండ్ల విజయ్, నవీన్ రెడ్డి, సుధీర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అశోక్, నిశాంత్ రెడ్డి, సాయి నితిన్ నియోజకవర్గ అధ్యక్షులు కైలాష్, రేవంత్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు అంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ, హరీష్,సుందర్, చరణ్, గౌతమ్,బాబా ఇమ్రాన్, బబ్లు, అక్షయ్,రఫీ,రాహుల్ రెడ్డి,సాయి యాదవ్,తేజు,తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అనంతపురం, ఆంధ్రజననాడు జూన్ 22 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, కిరణ్మయి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 751 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం చూపించరాదన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదని, గడువు తీరిన అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ కు సంబంధించి ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో పాజిటివిటి శాతంలో మరింత పురోగతి వచ్చేలా చూడాలని, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ క్షేత్రస్థాయిలో రెండు, మూడు ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్ సరఫరాపై తనిఖీలు చేయాలన్నారు. పెన్నా పరిధిలో ఉన్న ఇసుక రీచ్ లను అందుబాటులోకి తీసుకురావాలని డిడి మైన్స్ ని ఆదేశించారు. ఇసుక అందుబాటులో ఉంచడంపై మానిటర్ చేయాలన్నారు. పోలీస్ శాఖ పరిధిలో అందించే సేవలలో కూడా మరింత పురోగతికి తీసుకురావాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ లో పురోగతి కనిపించాలని, తక్కువ పనితీరు ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.. ఆయా శాఖల అధికారులు ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ పై పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డ్వామా పిడి సలీమ్ భాష, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, మైన్స్ డిడి ఆదినారాయణ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిటిసి వీర్రాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, హౌసింగ్ పిడి శైలజ, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, డిసిఓ అరుణకుమారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు వసంతలత, యుగేశ్వరిదేవి, రియజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# యోగాంధ్ర రాష్ట్ర స్థాయి విజేతలకు అభినందనలు

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అనంతపురం, ఆంధ్రజననాడు, జూన్ 22 :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర--2026 కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రీడాకారులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన యోగాంధ్ర విజేతలు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గారిని కలువగా.. యోగాంధ్ర విజేతలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈనెల 15, 16, 17 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ప్రథమ స్థానాలు సాధించిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం జూన్ 18, 19 తేదీలలో విజయవాడ సమీపంలోని గుంటుపల్లి డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీలలో అనంతపురం జిల్లా నుంచి 18 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో ఆరుగురు విజేతలుగా నిలిచి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు.విజేతల వివరాలు :జూనియర్ విభాగం :ఫోటోగ్రఫీ పోటీలు -- వరుణవి : ప్రథమ స్థానంస్లోగన్ పోటీలు -- గోపాలం గిరిధర్ : ద్వితీయ స్థానంయంగ్ విభాగం క్విజ్ పోటీలు -- డాక్టర్ సృజన : ప్రథమ స్థానం స్లోగన్ పోటీలు -- భావన రసజ్ఞ : తృతీయ స్థానంసీనియర్ విభాగం : సోలో యోగాసన పోటీలు -- ఎం. చలపతి : తృతీయ స్థానం యోగా పాటల పోటీలు -- ఎ. లక్ష్మీనారాయణ : తృతీయ స్థానంవిజేతలలో భావన రసజ్ఞ మరియు ఎం.చలపతి గత సంవత్సరం యోగాంధ్ర--2025 పోటీలలో కూడా పాల్గొని ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా ఎం.చలపతి 2025 సంవత్సరంలో విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో యోగా ప్రోటోకాల్ ప్రదర్శనలో పాల్గొనడం విశేషం. వృత్తిరీత్యా పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.చలపతి యోగా రంగంలోనూ విశేష సేవలందిస్తూ, పోలీస్ శాఖ నిర్వహించే వివిధ యోగా పోటీలలో పాల్గొని ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. జిల్లా స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించి, ప్రతిభావంతులైన పోటీదారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి విజయవాడకు తీసుకెళ్లి, వారు బహుమతులు సాధించేలా ప్రోత్సహించినందుకు యోగాంధ్ర అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ జి.రామకృష్ణారెడ్డిని, యోగాంధ్ర పోటీల ఇన్‌చార్జ్ మరియు ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ కుమార్ ని, ఆయుష్ విభాగానికి చెందిన యోగా మాస్టర్ కృష్ణవేణిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన ఈ విజేతలకు జూన్ 21న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక స్థానం కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ప్రముఖ యోగ గురువు శ్రీ రాందేవ్ బాబా మరియు మంత్రుల సమక్షంలో నిర్వహించిన యోగా ప్రోటోకాల్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించగా, మంత్రులు స్వయంగా విజేతలను అభినందించి మోమెంటో సర్టిఫికెట్ లను అందించి వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని యోగ సాధకులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో కూడా రాణించి అనంతపురం జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం, ఆంధ్రజననాడు, జూన్ 22:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా తమ సమస్యలు తెలిపేందుకు రెవెన్యూ భవన్ వద్దకు పలువురు విభిన్న ప్రతిభావంతులు రాగా తెలుసుకుని, వారి వద్దకే జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెళ్లి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు తమకు బ్యాంకు రుణాలు, భూమి, తదితర సమస్యలను తెలియజేయగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.





మొదటి అంతస్తులో ఉన్న రెవెన్యూ భవన్ నుండి వారి వద్దకే స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించడం పట్ల దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు.

## రూడ్ సెట్ సంస్థలో పురుషులకు జూన్ 29 వ తేదీ నుండి సి సి టి వి కెమెరా ఇన్స్టలేషన్ మరియు ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ నందు 30 రోజుల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాలు

**అనంతపురము, ఆంధ్రజననాడు, జూన్22:** – రూడ్ సెట్ సంస్థలో పురుషులకు జూన్ 29 వ తేదీ నుండి సి సి టి వి కెమెరా ఇన్స్టలేషన్ మరియు ఫోటోగ్రఫీ ఛ వీడియోగ్రఫీ నందు 30 రోజుల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని సంస్థ డైరెక్టర్ పి. జాహ్నవి కీర్తి ప్రియ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణ కు గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ మహిళలు అర్హులు, వయసు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు కలిగి ఉండవలెననీ, అలాగే ఆధార్ కార్డ్ మరియు రేషన్ కార్డ్ కలిగి ఉండవలెననీ, శిక్షణ కాలంలో శిక్షణతో పాటు భోజనం మరియు వసతి సౌకర్యాలు ఉచితంగా కల్పించబడుతుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 96188 76060 నంబర్ ను సంప్రదించవలెననీ డైరెక్టర్,రూడ్ సెట్ సంస్థ, ఆకుతోటపల్లి గ్రామం, అనంతపురం వారు ఒక ప్రకటనలో తెలిపారు కార్యాలయం నంబర్: ఫోన్: 08554-255925

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం నిర్వహణ

**జిల్లా వ్యాప్తంగా అందిన 82 పిటిషన్ల స్వీకరణ**

**ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**

**బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ వెల్లడి**







**తిరుపతి, ఆంధ్రజననాడు, జూన్ 22:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 82 పిటిషన్లను స్వీకరించి, వారి సమస్యలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల వినతులను ఓర్పుతో విని, సమస్యల స్వభావాన్ని అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఫిర్యాదుదారులకు సమస్యల పరిష్కార ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, వారికి భరోసా ఇచ్చారు.అందిన ప్రతి పిటిషన్ను సంబంధిత అధికారులకు వెంటనే పంపించి, ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేదా నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలకు సత్వర న్యాయం అందించడం, వారి సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం చూపడం పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీనివాసులు పరిపాలన), శ్రీలత (మహిళా పోలీస్ స్టేషన్), ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# ఎంఆర్పీకి మించి ఎరువుల విక్రయం

**విజిలెన్స్ తనిఖీల్లో అక్రమాలు బట్టబయలు**

**రూ.4.09 లక్షల విలువైన 274 బస్తాల విక్రయాలపై నిలుపుదల**





**వెల్దుర్తి, ఆంధ్ర జననాడు,జూన్ 22:** వెల్దుర్తి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో గరిష్ట చిల్లర ధర (ఎంఆర్పీ) కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీల్లో గుర్తించారు. ఈ నేపథ్యంలో రూ.4,09,450 విలువైన 274 బస్తాల ఎరువుల విక్రయాలను నిలిపివేస్తూ సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ శ్రీమతి కె. చౌడేశ్వరి (ఐపీఎస్) ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన తనిఖీల్లో సీఐ కె. పవన్ కిషోర్, వ్యవసాయ అధికారి ఎస్. విశ్వనాథ్, మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ బాషా పాల్గొన్నారు.పట్టణంలోని శ్రీ లక్ష్మీ దత్త వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీ రేణుకా ఎల్లమ్మ ఫర్టిలైజర్స్, రేణుకా మాతా ఆగ్రో ఏజెన్సీస్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలను పరిశీలించిన అధికారులు స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, గోదాముల నిల్వలు, స్టాక్ బోర్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్పిక్ 20-20-00-13, టీఎస్పీ ఎరువులను నిర్ణీత ధరలకు మించి విక్రయించినట్లు గుర్తించారు.దీంతో నిత్యావసర వస్తువుల చట్టం-1955 సెక్షన్ 6(ఏ) కింద కేసు నమోదు చేసి, సంబంధిత ఎరువుల నిల్వల విక్రయాలపై తక్షణమే నిలుపుదల విధించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా డీలర్లు ప్రతిరోజూ స్టాక్ వివరాలను నమోదు చేయాలని, అనుమతి పొందిన ఎరువులను మాత్రమే విక్రయించాలని అధికారులు హెచ్చరించారు. అలాగే రైతులకు తప్పనిసరిగా బిల్లులు జారీ చేయాలని, ఆధార్ అనుసంధానంతో ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ మరియు ఈ-పాస్ విధానం ద్వారానే ఎరువుల విక్రయాలు నిర్వహించాలని సూచించారు.రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## కంచుకోట ను కాపాడాల్సిన బాధ్యత బూత్ కన్వీనర్లదే

**ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**



**ఎర్రగొండపాలెం ,ఆంధ్ర జన నాడు జూన్ 22:** పులల చెరువు మండలంలో సోమవారం నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ పుల్లలచెరువు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, పుల్లలచెరువు మండలంలోని ప్రతి బూత్ కన్వీనర్ సర్ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని,ఏ కార్యకర్త కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ,అర్హులైన వారికి కొత్తగా ఓటు నమోదు చేయించాలని, అనుమానం ఉన్న ఓట్లపై వెంటనే ఆర్వో దృష్టికి తీసుకువెళ్లాలని ,ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు

## ఘనంగా పసుపు సైనికుడి జన్మదిన వేడుకలు




**ఎర్రగొండపాలెం ఆంధ్ర జన నాడు జూన్ 22:** యర్రగొండపాలెం పట్టణంలోని అన్నా క్యాంటీన్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియా నాయకులు షేక్ అజారుద్దీన్ జన్మదిన వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అజారుద్దీన్ కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నా క్యాంటీన్ లో ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పరువులు టిడిపి నేతలు అజారుద్దీన్ కు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియాలో కీలక భూమిక పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు,మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, పోట్ల గోవిందు,మేకల వలరాజు, వేగినాటి శ్రీనివాస్, షేక్ మస్తాన్ వలి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, తెలుగు యువత నాయకులు షేక్ వలి, టీడీపీ సీనియర్ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ను ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో బాబు

**లాభ, నష్టాల లెక్కలు వేయకుండా ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేసిన ఘనత జగన్మోహన్**

**ప్రభుత్వ వ్యవస్థను ప్రైవేటీకరణ చేస్తూ బినామిలకు దోచిపెట్టే ఘనత చంద్రబాబు నాయుడు**

**వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి**

**ఆర్టీసీ ప్రైవేటీకరణకు నిరసన వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన**






**అనంతపురం, ఆంధ్రజననాడు, జూన్ 22:** ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో చంద్రబాబు అంటూ అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలువు మేరకు, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి వైయస్సార్ సీపీ శ్రేణులతో కలిసి అనంతపురము లోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ..గత వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆర్టీసీని ప్రభుత్వం లోకి విలీనం చేసి యాభై ఆరు వేల మంది ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులను చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన సూపర్ సిక్స్ తో పాటు ఏ ఒక్క హామీలు కూడా అమలు చేయకపోగా ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు, ఆలోచి దుర్మార్గపు ప్రయత్నాలను విరమించుకోవలన్నారు. వైయస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ... పేదలకు,సామాన్యులకు అండగా, రాష్ట్ర రవాణా వ్యవస్థ కు వెన్నెముకలా ఉంటున్న ఆర్టీసీ ను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు తెరవెనుక తీవ్రమైన ప్రయత్నాలు జపుగుతున్నాయన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు లాభ నష్టాల లెక్కలు వేసుకోకుండా ఆర్టీసీను ప్రభుత్వం లో విలీనం చేసి వేలాది మంది కార్మికుల పక్షాన నిలబడ్డారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను తన బినామిలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తే కేవలం ఆర్టీసీ కార్మికులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు నష్టపోతారన్నారు. ప్రైవేటీకరణను విరమించకపోతే వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని చెప్పారు. వైయస్సార్ సీపీ నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాన్ని అమ్మే ప్రయత్నం చేస్తారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి మూడు లక్షల యాభైవేల మంది కార్మికులను రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పల్లెలకు, పట్టణాలకు మధ్య అనుసంధానంగా పట్టుకొమ్మల్లా ఉన్న ఆర్టీసిని నష్టాల్లో ఉన్నట్టు సాకు చూపుతూ ప్రైవేటీకరణ చేయడానికి చూస్తున్నారన్నారు. ప్రజకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుసేన్ పీర, ట్రెడ్ యూనియన్ నగర అధ్యక్షులు మార్కెట్ ఖాజా, బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, నాయకులు సంపంగి రామాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి, గజ్జల నాగేష్, నిజాం, ప్రకాష్, సాకే చిరంజీవి, రాజశేఖర్ రెడ్డి, కుళ్లాయప్ప, సతీష్, అనిల్ గౌడ్, మహమ్మద్ హుసేన్, వెంకటేష్, శ్రీనివాస్ నాయక్, రామంజి, సంగమేష్, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రవి కుమార్, సాకే రామాంజనేయులు, మన్సూర్, మణికంఠ, తేజ, ఆటో వెంకీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**ఎమ్మిగనూరుఆంధ్రజననాడు ,జూన్ 22:** హైకోర్టు తీర్పు కారనంగా కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ). రాష్ట్రంలో మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా తక్షణమే కార్మికులను రెగ్యులర్ చేసే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎల్లప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాకముందు మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని చంద్రబాబు నాయుడు అనేక సమావేశంలో హామీలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ వయసును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచడం జరిగిందని అదేవిధంగా మున్సిపాలిటీలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికులకు కూడా 62 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.పి పి పి విధానం ద్వారా మున్సిపాలిటీలో 14 రకాల పనులకు ప్రైవేట్ కాంట్రాక్ట్ వ్యక్తులకు అప్పజెప్పడం జరిగిందని దీని ద్వారా భవిష్యత్తులో మున్సిపాలిటీ రంగంలో పనిచేస్తున్న కార్మికులను తొలగించే విధంగా ప్రభుత్వం పలు జీవోలను విడుదల చేసిందని తక్షణమే జీవోలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెన్ఫిట్ ను కల్పించి,గ్రాచ్యుటి, అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలని వారు కోరారు.పారిశుద్ధ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇంటి స్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు పోరాటానికి సిద్ధమవుతారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు,మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి భీమన్న గౌడ్, చిన్న రంగడు,ఆదాము,ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలి

**అధికారులు స్పందించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తాం**

**బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్**



**ఎమ్మిగనూరుఆంధ్రజననాడు ,జూన్ 22:** బహుజన సమైక్య సమితి మండల కన్వీనర్ యోబు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులోని స్థానిక ఎన్ఏపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బహుజన సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ మాట్లాడారు.మూడు రోజుల క్రితం ఎమ్మిగనూరులోని నారాయణ విద్యాసంస్థల ముట్టడికి పిలుపునిచ్చామని,అయితే సమస్య ఒక్క నారాయణ విద్యాసంస్థకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతూ ఆర్థిక దోపిడీ జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు,యూనిఫాంలు, ప్రత్యేక ఫీజులు,యాక్టివిటీ ఫీజులు మరియు ఇతర పేర్లతో భారీ మొత్తాలు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చడం ఆందోళనకర పరిణామమన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల సమయంలో తల్లిదండ్రుల నుండి కమిట్‌మెంట్ పత్రాలు తీసుకుంటున్న సందర్భాల్లో ఫీజుల వివరాలను పూర్తిగా, స్పష్టంగా పెన్నుతో నమోదు చేయకుండా ఖాళీగా లేదా పెన్సిల్‌తో రాసి సంతకాలు తీసుకుంటున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఏ పత్రంపైనా అయినా సంతకం చేసే ముందు ఫీజుల వివరాలు, నిబంధనలు, షరతులు పూర్తిగా పెన్నుతో స్పష్టంగా నమోదు చేయాలని డిమాండ్ చేయాలని సూచించారు.ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బహుజన సమైక్య సమితి నాయకులు, కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, తమ హక్కుల గురించి తెలియజేస్తారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి పత్రాలపైనా పూర్తి వివరాలు లేకుండా సంతకాలు చేయరాదని, ఫీజులకు సంబంధించిన ప్రతి చెల్లింపుకు తప్పనిసరిగా అధికారిక రసీదు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల వార్షిక ఆడిట్ నివేదికలు, ఆదాయం-వ్యయాల లెక్కలు, ఫీజుల నిర్మాణం మరియు ఇతర ఆర్థిక వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.అనేక ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బందికి చట్టబద్ధంగా అమలు చేయాల్సిన పీఎఫ్ (పీఎఫ్), ఈఎస్ఐ (ఈ ఎస్ ఐ), గ్రాట్యుటీ, మరియు ఇతర కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా లేదా అనే అంశంపై కార్మికశాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా విచారణ జరపాలని కోరారు.అదేవిధంగా విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) నిబంధనలు, పాఠశాల గుర్తింపులు, భవన భద్రత, అగ్నిమాపక శాఖ అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలు, విద్యార్థుల భద్రత మరియు ఇతర చట్టబద్ధ అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన సమైక్య సమితి నాయకులు, కార్యకర్తలు తమ తమ జిల్లాల్లో జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈఓ), ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ), జిల్లా కలెక్టర్లు, కార్మికశాఖ అధికారులు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మరియు విద్యాశాఖ మంత్రికి చట్టబద్ధమైన ఫిర్యాదులు సమర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) లేదా రిట్ పిటిషన్ ద్వారా హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేపడతామని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో జరుగుతున్న అక్రమ ఫీజుల వసూళ్లు, ఆర్థిక దోపిడీ, పారదర్శకత లేని పరిపాలన మరియు కార్మిక హక్కుల ఉల్లంఘనలను అంతమొందించే వరకు బహుజన సమైక్య సమితి ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దేవపుత్ర, మండల నాయకులు దేవదాసు, బీఎస్ఎస్ అనుబంధ సంఘ నాయకుడు,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గడ్డం ఉసేని తదితరులు పాల్గొన్నారు.విద్య హక్కు వ్యాపారం కాదు.తల్లిదండ్రులపై ఆర్థిక దోపిడీ ఆపాలి.ప్రైవేట్ విద్యాసంస్థల్లో పారదర్శకత తీసుకురావాలి.

# ప్రజా అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా పరిష్కరించాలి

**పీజీఆర్ఎస్‌లో 349 ప్రజా దరఖాస్తుల స్వీకరణ**

**నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల ఆంధ్రజననాడు ,జూన్ 22:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలకు పరిష్కారం అందించాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించినప్పటికీ తిరిగి రీఓపెన్ అయిన 96 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖలు నాణ్యమైన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా పరిష్కార వేదికకు సంబంధించిన నాలుగు అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి తగిన ఎండార్స్ మెంట్‌తో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు మరింత చేరువగా సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశాన్ని ఈ క్లినిక్‌లు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 177 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిలో రెవెన్యూ, గ్రామ వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 2, అడంగల్ సవరణలకు సంబంధించినవి 15, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22 ఏ భూములకు సంబంధించినవి 11, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 33, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 67, సర్వే మరియు రీ సర్వేలకు సంబంధించినవి 41, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 8 దరఖాస్తులు ఉన్నట్లు వివరించారు.

# కార్యకర్తలకు అండగా కూటమి ప్రభుత్వం




**ఓర్వకల్ ఆంధ్రజననాడు ,జూన్ 22:** నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సహకారంతో ఓర్వకల్ గ్రామానికి చెందిన తోట అయ్యపు రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును =ం.3,24,100 /-అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓర్వకల్ టిడిపి మండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి, మండల సీనియర్ నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, ఓర్వకల్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, ఓర్వకల్ చెన్నకేశవ స్వామి టెంపుల్ చైర్మన్ కె. వెంకటరామిరెడ్డి, శ్రీరామిరెడ్డి , శ్రీధర్ రెడ్డి, సతీష్ రెడ్డి,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు మండలం మోడల్ స్కూల్ లో 24 వ తేదీ ప్రవేశా పరీక్ష



**ఓర్వకల్ ఆంధ్రజననాడు ,జూన్ 22:** ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026-27 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ లో మిగిలి ఉన్న 7వ తరగతి, 8వ తరగతి, 9వ తరగతి ప్రవేశాల కోసం అర్హులైన దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల కు మాత్రమే జూన్ 24 వ తేదీ ఓర్వకల్లు మోడల్ స్కూలు లో ఉదయం 10 గంటలకు జరిగే ప్రవేశ పరీక్ష కు తప్పక హాజరు కావాలి. హాజరు అయ్యే విద్యార్థి, పరీక్ష ప్యాడ్, పెన్ తో రావాలని ప్రిన్సిపాల్ జోసిల్ల వాట్స్ తెలియజేసారు.ఫలితాల ప్రకటన 25-06-2026 న ప్రకటించబడుతుంది. సర్టిఫికేట్ పరిశీలన మరియు ప్రవేశాలు 26-06-2026న నిర్వహించబడతాయి.

# చెన్నై నుండి సూరత్ కు పోవు రోడ్డు పక్కన ఉన్న పొలాలకు దారి చూపించండి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్**



**కర్నూల్ ఆంధ్రజననాడు ,జూన్ 22:** హైవే రోడ్డుకు రైతులు తమ పొలాలను చాలా తక్కువ రేటుకు ఇచ్చారు రోడ్డు నిర్మాణం పూర్తి అవుతున్నది రైతుల భూములు ఖరీఫ్ ప్రారంభం కావడంతో సాగుకు నోచుకోవడం లేదు రైతుల పొలాలకు పోవడానికి దారి లేకపోవడం చేత సాగు చేయ లేక పోతున్నారు అని ఆంధ్ర ప్రదేశ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో బాధ్యత రైతులతో కలిసి డిఆర్ఓ నారాయణమ్మ కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ హైవే అధికారులు హైవే రూల్స్ పాటించకుండా తమ ఇష్టానుసారంగా సర్వీస్ రోడ్డు వేస్తూ రైతుల పంట పొలాలకు వెళ్ళకుండా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు అక్కడక్కడ అండర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయక పోవటం చేత ఖరీఫ్ లో పంటలు రైతులు వేయలేకపోతున్నారు అని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి హైవే వారితో సంప్రదించి రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయి సాగు చేసుకోవడానికి అవకాశం కలిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సీతారాముడు,ఆంజనేయులు, మద్దిలేటి,ఈశ్వరయ్య తదితర బాధిత రైతులు పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**ఎర్రగొండపాలెం ఆంధ్ర జన నాడు జూన్ 22:** త్రిపురాంతకం మండల కేంద్రంలో రాములవారి గుడి నూతన ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ నూతన ప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ స్వామివారి ఆశీస్సులు తీసుకొని ప్రజల సుఖశాంతులు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.

## రాములవారి ఆశీస్సులు తీసుకున్న టిడిపి ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





**ఎర్రగొండపాలెం ఆంధ్ర జన నాడు జూన్ 22:** త్రిపురాంతకం మండల కేంద్రంలో రాములవారి గుడి నూతన ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ నూతన ప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు స్వామివారి ఆశీస్సులు తీసుకొని ప్రజల సుఖశాంతులు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.

## తిరుపతి--కడప సూపర్ లగ్జరీ బస్సు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.తిరుపతి,





**ఆంధ్రజననాడు ,జూన్ 22:** ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి పునీత్ సాయి, విద్యార్థిని యశ్విత కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి మృతుల కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపిన మంత్రి. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ఆరాతీవ్రగాయాలైన వారికి మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని సూచనబాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి భరోసారోడ్డు భద్రతా ప్రమాణాలు, బస్సు--లారీ వివరాలపై ఫోన్లో అధికారులతో మంత్రి ఆరాభవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచన ప్రమాదంలో గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలన్న మంత్రి

# నిధుల కొరత - సమస్యల తిష్ట

**అస్తవ్యస్తంగా పంచాయతీల పాలన**

**రాష్ట్రంలో 13,351 గ్రామ పంచాయతీలు**

**70 శాతానికి పైగా పంచాయతీలకు సొంత ఆదాయం తక్కువ**

**ఆస్తి పన్ను ద్వారా ఏడాదికి రూ.3 లక్షలలోపే ఆదాయం**

**రూ.400 కోట్లకుపైగా పెండింగ్ బిల్లులు**




రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ఆదాయ వనరులు తక్కువగా ఉన్న చిన్న పంచాయతీల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో జాప్యం కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో పాటు రోజువారీ నిర్వహణ కూడా కష్టసాధ్యంగా మారుతోంది. రాష్ట్రంలోని 13,351 గ్రామ పంచాయతీల్లో 70 శాతానికి పైగా పంచాయతీలకు సొంత ఆదాయం చాలా తక్కువగా ఉంది. వీటిలో ఎక్కువ పంచాయతీలకు ఆస్తి పన్ను ద్వారా ఏడాదికి రూ.3 లక్షలలోపే ఆదాయం వస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధుల కింద సుమారు రూ.1,015 కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల కావాల్సి ఉంది. ఈ నిధుల ద్వారానే తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల సంరక్షణ వంటి కీలక సేవలు కొనసాగుతున్నాయి. అయితే నిధుల విడుదలలో ఆలస్యం కారణంగా గ్రామీణ పాలనపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.400 కోట్లకుపైగా బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్కో పంచాయతీలో సగటున రూ.3 లక్షల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. సర్పంచుల పదవీకాలం ముగిసే ముందు చేపట్టిన రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు గుత్తేదారులకు చెల్లింపులు జరగకపోవడంతో కొత్త పనులకు వారు ముందుకు రావడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో కొందరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చించి మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. నిధులు విడుదలైన తర్వాత బిల్లులు సమర్పించి తిరిగి పొందాలనే ఆశతో ఈ ఖర్చులు భరిస్తున్నారు. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా ప్రతి పంచాయతీలో కనీసం ఇద్దరు గ్రీన్ అంబాసిడర్లను నియమించారు. ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించి సంపద సృష్టి కేంద్రాలకు తరలించే బాధ్యత వీరిదే. అదనంగా షెడ్ మిత్రను కూడా నియమించారు. ఒక్కొక్కరికి నెలకు రూ.7 వేల వేతనం చెల్లించాల్సి వస్తోంది. తాగునీటి సరఫరా నిర్వహణకు ప్రతి పంచాయతీ ఏడాదికి రూ.1 లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు ఖర్చు చేస్తోంది. మోటార్ల మరమ్మతులు, పైపుల మార్పిడి, పంపు ఆపరేటర్ల వేతనాలు ప్రధాన వ్యయాలుగా మారాయి. కొన్ని చోట్ల ఇద్దరు లేదా ముగ్గురు పంపు ఆపరేటర్లకు నెలకు రూ.5 వేల చొప్పున చెల్లించాల్సి వస్తోంది. నిధుల కొరతతో ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు కూడా వాయిదా పడుతున్నాయి. చిన్న పంచాయతీల్లో కూడా వీధి దీపాల నిర్వహణకు ఏడాదికి సుమారు రూ.50 వేల వరకు ఖర్చవుతోంది. ఒక ఎల్ఈడీ దీపం మరమ్మతుకు కనీసం రూ.400 వ్యయం అవుతోంది. గాలులు, వర్షాల కారణంగా తరచూ దీపాలు దెబ్బతింటుండటంతో నిర్వహణ భారంగా మారింది. గతంలో ఈ బాధ్యతను ఈఈఎస్ఎల్ సంస్థ నిర్వహించగా ప్రస్తుతం పంచాయతీలే భరిస్తున్నాయి. నిధుల కొరత కారణంగా గ్రామాల్లో తాగునీటి సరఫరా అంతరాయానికి గురయ్యే ప్రమాదం ఉంది. పారిశుద్ధ్య నిర్వహణ దెబ్బతింటే చెత్త పేరుకుపోయి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. వీధి దీపాల మరమ్మతులు ఆలస్యమైతే రాత్రి వేళల్లో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో గ్రామాల పురోగతి మందగించడమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా తగ్గిపోతున్నాయి. నిధుల విడుదల మరింత ఆలస్యమైతే గ్రామీణ పాలనపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి నెలకొంది.

# నరసాపురంలో దారుణం

**పెళ్లి ప్రతిపాదన తిరస్కరించడంతో మహిళ హత్య**

**పాత స్నేహితుడి కత్తిదాడిలో ఏఎన్ఎం విద్యార్థిని మృతి**

**శిక్షణ ముగించుకుని స్వగ్రామానికి వస్తుండగా దాడి**

**అడ్డుకున్న డ్రైవర్‌పై కూడా దాడి**



పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో ఆదివారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించిందన్న ఆగ్రహంతో ఓ వ్యక్తి తన పాత స్నేహితురాలిపై కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో ఆమెతో పాటు ఉన్న కారు డ్రైవర్ కూడా గాయపడ్డాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సఖినేటిపల్లికి చెందిన జాలెం టీనా రోజా (31) ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసి సూళ్లూరుపేటలోని ఓ నర్సింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్నారు. శిక్షణ ముగించుకుని ఆదివారం ఉదయం రైలులో నరసాపురం చేరుకున్నారు. ఆమె సమాచారం మేరకు సఖినేటిపల్లికి చెందిన డ్రైవర్ అంగర సురేశ్‌బాబు కారుతో రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. ఇద్దరూ స్వగ్రామానికి బయలుదేరగా మార్గమధ్యంలో వారి పాత స్నేహితుడు మార్గాని రమేశ్ కూడా వారితో చేరాడు. ప్రయాణ సమయంలో రమేశ్ తనను పెళ్లి చేసుకోవాలని రోజాను కోరినట్లు సమాచారం. అయితే ఆమె స్పష్టంగా నిరాకరించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతసేపటి తర్వాత జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ టీ దుకాణం వద్ద వాహనాన్ని ఆపారు. అందరూ కిందకు దిగిన వెంటనే రమేశ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో రోజాపై విచక్షణారహితంగా దాడి చేశాడు. రోజాను రక్షించేందుకు ప్రయత్నించిన డ్రైవర్ సురేశ్‌బాబుపై కూడా రమేశ్ కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడిపోయిన రోజాను స్థానికులు వెంటనే ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాయపడిన సురేశ్‌బాబు చికిత్స పొందుతున్నారు. సురేశ్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ బి.యాదగిరి తెలిపారు. నిందితుడు రమేశ్‌ను పట్టుకునేందుకు ముగ్గురు సీఐల ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు నరసాపురం డీఎస్పీ ఎం.సుధాకర్ వెల్లడించారు. టీనా రోజాను విశ్రాంత ఉపాధ్యాయిని పమ్మి దయామణి దత్తత తీసుకుని పెంచారు. రోజాకు 12 ఏళ్ల క్రితం నవీన్‌కుమార్‌తో వివాహం జరిగింది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ విభేదాల కారణంగా కొన్నేళ్లుగా భర్తకు దూరంగా ఉంటున్నట్లు తెలిసింది. వృద్ధాప్యంలో తనకు అండగా ఉంటుందని భావించిన దత్తత కుమార్తె మృతితో దయామణి కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. తాజాగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చినందుకు గిరిజన యువతిని దారుణంగా హత్య చేసిన ఘటనమన్యం జిల్లా పాలకొండ మండలం బర్నసీతంపేట గ్రామంలో చోటుచేసుకుంది. అయితే ఈ కేసును కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడు ఎం.సింగుపురం గ్రామానికి చెందిన మాజీ వాలంటీర్ రెడ్డి భువనేశ్వర్ అని పోలీసులు తెలిపారు. పాలకొండ మండలం బర్నసీతంపేట గ్రామానికి చెందిన గిరిజన యువతి బిడ్డిక ఉషారాణి(32) నిందితుడు భువనేశ్వర్‌ను పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేయడంతో మరో వ్యక్తితో కలిసి ఉషారాణిని చంపడానికి పథకం పన్నాడు. చివరికి ఊపిరాడకుండా చేసి హతమార్చారు.

# బొగ్గు టిప్పర్ ఢీకొని భూపాలపల్లి డీటీఓ వెంకన్న దుర్మరణం!

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం**

**వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా డీటీఓ వెంకన్నను వేగంగా ఢీకొన్న టిప్పర్**

**అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన వెంకన్న**

**డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**సమగ్ర విచారణకు ఆదేశించిన మంత్రి పొన్నం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ ఉదయం ఒక అత్యంత దారుణమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రభుత్వ విధుల్లో భాగంగా రోడ్డుపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి బి. వెంకన్న (45) ను ఒక బొగ్గు టిప్పర్ లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన జిల్లా అధికార యంత్రాంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వివరాల్లోకి వెళితే... గణపురం మండలం చెల్పూర్ శివారులోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం ఎదుట, ఆర్టీవో ఆఫీస్ సమీపంలో డీటీఓ వెంకన్న తన సిబ్బందితో కలిసి ఉదయం రెగ్యులర్ వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల నుండి బొగ్గు లోడ్‌తో పరకాల వైపు అతివేగంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్ లారీ అదుపుతప్పి.. వెనుక నుంచి నేరుగా వెంకన్నపైకి దూసుకెళ్లింది. లారీ వేగానికి డీటీఓ వెంకన్న శరీరం పూర్తిగా నుజ్జునుజ్జయి రోడ్డుపై పడిపోయింది. కళ్లెదుటే జరిగిన ఈ ఘోర ప్రమాదాన్ని చూసి తోటి రవాణా శాఖ సిబ్బంది, స్థానికులు తీవ్ర షాక్‌కు లోనయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన వెంకన్న.. గతంలో జగిత్యాల జిల్లాలో పనిచేశారు. అక్కడి నుండి కేవలం 15 నుండి 20 రోజుల క్రితమే ఆయన భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వచ్చి డీటీఓగా బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా విధుల్లో చేరిన కొన్ని రోజుల్లోనే ఆయన ఇలా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం ఆ కుటుంబంలో కోలుకోలేని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు.


# పుల్లంపేట వద్ద లారీ, బస్సు ఢీ

**15 మంది ప్రయాణికులకు గాయాలు**

**ప్రమాదస్థలంలో బాలుడు, ఆస్పత్రికి తరలిస్తుండగా బాలిక మృతి**

**15 మందికి తీవ్రగాయాలు**

**బాధితులకు అండగా ఉంటామని మంత్రి మండిపల్లి హామీ**



తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉడుమువారిపల్లె సమీపంలో కడప డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండేళ్ల వయసున్న బాలుడు ఘటనాస్థలంలో మృతి చెందగా 16 ఏళ్ల బాలిక ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఈ ప్రమాదంలో 15 మందికి తీవ్రగాయాలు కాగా పలువురి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేశారు. కడప డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 37 మంది ప్రయాణికులతో తిరుపతి నుంచి కడప వైపు కడప-చెన్నై రహదారిపై వెళ్తోంది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ఒక లారీ, ఆర్టీసీ బస్సును అత్యంత వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ఒక వైపు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న రెండేళ్ల బాలుడు పునీత్ సాయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బస్సులోని ప్రయాణికుల్లో 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. కాళహస్తికి చెందిన యశ్విత (16) అనే బాలికకు తీవ్రగాయాలు కావడంతో ఆమెను కడప రిమ్స్ (=×మీా) ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూసింది. సహాయక చర్యలు: ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని ఆసుపత్రులకు, అలాగే మరికొందరిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తెలిసింది. అనుభవం లేని క్లీనర్ వాహనాన్ని నడిపినట్లు తెలిసింది. వేగంగా వస్తున్న లారీపై నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. తిరుపతి జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై మంత్రి అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హామి ఇచ్చారు. మంత్రి అనగాని కూడా ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు చికిత్సపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# నాంపల్లి కోర్టు సమన్లు

**విచారణకు హాజరు కాని అల్లుఅర్జున్**

**నాంపల్లి కోర్టుకు హాజరుకావాలని అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు**

**షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన బన్నీ!**

**అల్లు అర్జున్ మినహా నాంపల్లి కోర్టుకు హాజరైన నిందితులు**



నాంపల్లి కోర్టుకు హాజరుకావాలని నటుడు అల్లు అర్జున్‌కు సమన్లు జారీ అయిన సంగతి తెలిసిందే. వ్యక్తిగతంగా హాజరు కావాలని 19 మంది నిందితులకు నాంపల్లి కోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేయగా, షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి అల్లు అర్జున్ మినహాయింపు కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అల్లుఅర్జున్ మినహా మిగతా నిందితులు నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. జడ్జి ముందు బాండ్లపై సంతకాలు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టు విచారణను వచ్చే నెల 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను ఏ-11గా చేర్చారు. ఏ-1 నుంచి ఏ-10 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని నిందితులుగా పేర్కొన్న పోలీసులు, ఇప్పటికే 23 మంది నిందితులపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. 2024 డిసెంబర్ 4న పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా తొక్కిసలాట జరగగా, రేవతి అనే మహిళ మృతి చెందడంతో పాటు కుమారుడు శ్రీతేజ్‌కు తీవ్రగాయాలైన సంగతి తెలిసిందే. నిందితుల వ్యక్తిగత హాజరు తర్వాత ట్రయల్ ప్రారంభానికి నాంపల్లి కోర్టు సిద్ధమైంది.

# అమెరికాలో తెలంగాణ విద్యార్థి ఆకస్మిక మృతి

**ఫ్లోరిడాలో ఆకస్మిక అనారోగ్యంతో అరుణ్ సాయిరెడ్డి మృతి**

**ఉన్నట్టుండి తీవ్ర అనారోగ్యానికి గురైన సాయిరెడ్డి**

**మృతుడిది మహబూబ్‌నగర్ జిల్లా**




ఉన్నత చదువులు చదివి, బంగారు భవిష్యత్తును వెతుక్కుంటూ అమెరికా వెళ్లిన తెలంగాణకు చెందిన మరో యువ విద్యార్థి అక్కడ అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయాడు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 26 ఏళ్ల అరుణ్ సాయిరెడ్డి బొల్లెందుల.. ఫ్లోరిడాలో ఆకస్మికంగా సంభవించిన తీవ్ర అనారోగ్యంతో కన్నుమూశాడు. ఈ విషాద వార్తతో ఆయన స్వగ్రామంలో ఒక్కసారిగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. అరుణ్ సాయిరెడ్డి హయ్యర్ స్టడీస్ కోసం యూఎస్ వెళ్లాడు. అక్కడ చదువు విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత.. ప్రస్తుతం ఫ్లోరిడా రాష్ట్రంలోని టెంపా నగరంలో నివసిస్తున్నాడు. అక్కడ స్టెమ్ ఓపీటీ (ుాజువీ ౡాు) కింద ఒక కంపెనీలో ప్రాక్టికల్ ట్రైనింగ్ పొందుతూ లైఫ్‌లో సెటిల్ అయ్యే ప్రాసెస్‌లో ఉన్నాడు. ఈ నెల 19వ తేదీ వరకు స్నేహితులతో ఎంతో యాక్టివ్‌గా, హెల్తీగా గడిపిన అరుణ్ సాయిరెడ్డి.. ఆ తర్వాత ఉన్నట్లుండి తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడు. రూమ్‌మేట్స్, ఫ్రెండ్స్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతడిని స్థానికంగా ఉన్న ఒక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డులో చేర్చుకున్న డాక్టర్ల బృందం అరుణ్‌ను కాపాడేందుకు అత్యవసర చికిత్స అందించింది. కానీ అప్పటికే పరిస్థితి పూర్తిగా విషమించడంతో ఆసుపత్రిలోనే కన్నుమూశాడు. 26 ఏళ్లకే కొడుకు శాశ్వతంగా దూరమయ్యాడనే వార్త వినడంతో ఇక్కడ ఉన్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అరుణ్ డెడ్ బాడీని తెలంగాణకు రప్పించేందుకు అక్కడి ప్రవాస తెలుగు సంఘాలు లీగల్ ప్రాసెస్ ప్రారంభించాయి.

# మెట్రో అవినీతికి భయపడే రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

**రఘునందన్ రావు**

**మెట్రో ఫేజ్-1 టేకోవర్ వ్యవహారంలో అవకతవకలు జరిగాయన్న రఘునందన్ రావు**

**ఫేజ్-2 పనులను కేంద్రం ఎందుకు అడ్డుకుంటుందని ప్రశ్న**


**సీఎం మాటలను మంత్రులే ఖాతరు చేయడం లేదని ఎద్దేవా**



తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ వార్ నెక్స్ట్ లెవెల్‌కు చేరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, తప్పులను కప్పిపుచ్చుకోవడానికే కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 టేకోవర్ వ్యవహారంలో తెరవెనుక భారీ ఎత్తున అవకతవకలు, అవినీతి జరిగాయని రఘునందన్ రావు సంచలన ఆరోపణ చేశారు. వీటిపై ఎక్కడ విచారణ జరిగి తనపై కేసులు ఫైల్ అవుతాయో అనే భయంతోనే... సీఎం రేవంత్ రెడ్డి కావాలనే కేంద్రంపై అభాండాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రో ఫేజ్-2 పనులను కేంద్ర ప్రభుత్వం తొక్కిపెడుతోందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఎంపీ పూర్తిగా కొట్టేశారు. “రాష్ట్రానికి ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి వచ్చిన భారీ రుణం ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ (పూచీకత్తు) వల్లే సాధ్యమైంది. కేంద్రమే అంతగా సపోర్ట్ చేస్తున్నప్పుడు, మెట్రో ఫేజ్-2 పనులను మోదీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుంది?” అని తెలంగాణ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ పాలన తీరును రఘునందన్ రావు తనదైన శైలిలో ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నెన్స్ ‘సుతి లేని సంసారం’ లాగా తయారైందని ఫైర్ అయ్యారు. సొంత క్యాబినెట్ మంత్రులే ముఖ్యమంత్రి మాటలను అస్సలు ఖాతరు చేయడం లేదని, అందుకే రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్ట్రేషన్‌లోకి వెళ్లిపోయి కేంద్రంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

# ప్రపంచంలోనే 5 సంపన్న నగరాలు ఇవే.. అన్ని సౌకర్యాలకు అనువైనవి..







ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా.. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

1 / 5

టోక్యో, జపాన్: టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది. టోక్యో, టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

2 / 5

శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా, సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది. శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

3 / 5

లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు. లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

4 / 5

సింగపూర్: సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు. సింగపూర్ సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ,

# పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా.. అయితే పెద్ద తప్పు చేసినట్లే.. లభాలు తెలిస్తే..






మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి.మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

# మీకూ చీటికిమాటికి పట్టరాని కోపం వస్తుందా? కోపాన్ని చిటికెలో మాయం చేసే టిప్స్ ఇవే..

కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది.. ఒక్కోసారి చిరాకు ఎక్కువగా ఉంటుంది. దీంతో కోపం ముక్కుపైకి వచ్చి తిష్టవేస్తుంది. ఇలా కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది. అది శాంతిని నాశనం చేస్తుంది. సంబంధాలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది. మీరు కూడా అందరిపై ఒకే విధంగా కోపంగా ఉంటారా? ఈ కోపాన్ని ఎలా నియంత్రించుకోవాలా అని ఆలోచిస్తున్నారా? ఈ చిట్కాలు పాటించండి..

### కోపాన్ని నియంత్రించుకోవడానికి చిట్కాలు

**లోతైన శ్వాస తీసుకోవాలి**

కోపాన్ని నియంత్రించడానికి సరళమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం లోతైన శ్వాస తీసుకోవడం. మనం కోపంగా ఉన్నప్పుడు మన శ్వాస వేగం అవుతుంది. ఇది శరీరంలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఇది మరింత కోపానికి దారితీస్తుంది. కాబట్టి మీరు కోపంగా ఉన్నప్పుడు, ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత మీ నోటి ద్వారా నెమ్మదిగా గాలిని వదిలివేయండి. ఇలా చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది. దీనివల్ల కోపం వెంటనే తగ్గుతుంది.

**చల్లటి నీరు తాగాలి**

కోపాన్ని నియంత్రించడానికి మరొక ప్రభావవంతమైన మార్గం చల్లని నీరు తాగడం. కోపం వచ్చినప్పుడు ఒక గ్లాసు చల్లటి నీరు తాగాలి. చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతను, మనస్సును చల్లబరుస్తుంది. అలాగే కోపాన్ని కూడా చల్లబరుస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

**మౌనంగా ఉండాలి**

కొంతమంది కోపంగా ఉన్నప్పుడు కోపంతో ఏదో ఒకటి మాట్లాడతారు. ఇలా చేయడం వల్ల అయిన వారితో ఉన్న మంచి సంబంధాలు దెబ్బతింటాయి. కాబట్టి కోపంలో తప్పుగా మాట్లాడటం కంటే కోపంగా ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మంచిది. కాబట్టి మీకు కోపం వచ్చినప్పుడల్లా మౌనంగా ఉండటం అలవాటు చేసుకోండి. మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది.



**అక్కడి నుంచి వెళ్లిపోవాలి**

మీరు చాలా కోపంగా ఉంటే ముందుగా లేచి ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోండి. ఎందుకంటే అక్కడ ఉండటం వల్ల కోపం పెరుగుతుంది. కాబట్టి లేచి వెళ్ళిపోవాలి. ఇలా స్థలాలను మార్చడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీని ద్వారా, మీ కోపం కూడా చల్లబడుతుంది.

**మొబైల్ చూడండి**

మీరు మీ మొబైల్ చూడటం ద్వారా కూడా మీ కోపాన్ని నియంత్రించుకోవచ్చు. కోపం తగ్గించుకోవడానికి మీ మొబైల్‌లో ఫన్నీ వీడియోలు చూడండి. ఇది కోపాన్ని తగ్గిస్తుంది. మనస్సును తేలికపరిచి, ప్రశాంతపరుస్తుంది.

**ఇష్టమైన సంగీతాన్ని వినాలి**


కోపాన్ని నియంత్రించుకోవడానికి మరో గొప్ప మార్గం మీకు ఇష్టమైన పాటలను వినడం. ఈ సమయంలో సంగీతం వినడం చాలా మంచి మార్గం. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది.

# ఇంట్లో ఒక చిన్న నెమలి ఈకను పెట్టుకోండి.. మీ సంపద అమాంతం పెరుగుతుంది!



ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే... హిందూ మతంలో నెమలి ఈకను కూడా పవిత్రమైనదిగా భావిస్తారు.. ఎందుకంటే.. దేవతలకు నెమలి ఈకలు అంటే అత్యంత ప్రియమైనవిగా చెబుతుంటారు. లక్ష్మీదేవి, వినాయకుడు, కార్తికేయుడు, ఇంద్రుడు, శ్రీ కృష్ణుడికి నెమలి ఈకలు ఎంతో ఇష్టమని నమ్ముతారు.. ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే చాలా మంది తమ ఇళ్లల్లో అందం కోసం నెమలి ఈకలను ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. అయితే, నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవడం వల్ల ఆ ఇంటికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. నెమలి ఈకలు ఇంట్లో ఉండడం వల్ల బోలెడు ప్రయోజనాలు పొందవచ్చుంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు. దీనిలో ఎంతో శక్తివంతమైన దైవీక గుణాలు ఉంటాయని చెబుతున్నారు. నెమలి ఈకలు ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇంట్లోని నెగటివ్ ఎనర్జీని దూరం చేస్తాయంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు వాస్తు ప్రకారం, ఇంట్లోని వాస్తు లోపాలను వదిలించుకోవడానికి నెమలి ఈకలను తెల్లటి దారంతో కట్టి ఇంటి ఈశాన్య దిశలో ఉంచాలని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. నెమల ఈకను ఇంట్లో గుమ్మంకు ముందు హాల్ లో ఎత్తులో పెట్టాలి. నెమలి ఈక కు ప్రతిరోజు సాంబ్రాణి పొగతో ధూపం వేయాలి. దీనిలో నెగెటివ్ ఎనర్జీని తొలగించే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇంట్లో డబ్బు దాచుకునే చోట నెమలి ఈకలను దాచుకోవటం వల్ల ఆర్థిక శ్రేయస్సు మెరుగుపడుతుంది. అలాగే ఇంట్లో సంపద, సంతోషకర వాతావరణాన్ని సృష్టిస్తాయని, మంచి విజయ అవకాశాలను కలిగిస్తుందని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు.

# ఆయుర్వేద అమృతం తిప్పతీగ..!




## ఈ జ్యూస్ ఎవరు తాగితే మంచిదంటే..

గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. గిలోయ్.. దీనినే తిప్పతీగా అని పిలుస్తారు.. ఆయుర్వేదంలో తిప్పతీగను అమృతంతో సమానమైనదిగా భావిస్తారు. ఇది శతాబ్దాలుగా వివిధ ఆరోగ్య సమస్యలకు అద్భుతమైన ఔషధంగా ఉపయోగించబడుతోంది. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, ఇమ్యునోమోడ్యులేటరీ వంటి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ లక్షణాల కారణంగా, జ్వరం, జలుబు, దగ్గు, మధుమేహం, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలను తరిమికొడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగటం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డయాబెటిక్ రోగులకు తిప్పతీగ రసం ఒక వరం లాంటిది. కడుపు సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి, మీరు ప్రతిరోజూ గిలోయ్ రసం తాగాలి. అంతేకాదు..చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నుండి బయటపడవచ్చు.గిలోయ్ ఆకులను జ్యూస్ చేసి కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. లేదా గోరు వెచ్చని నీటిలో గిలోయ్ పౌడర్ కలుపుకుని తాగవచ్చు. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల హార్మోన్ లెవెల్స్ బ్యాలెన్స్ చేయవచ్చు. ఆయుర్వేదంలో గిలోయ్ జ్యూస్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యను నియంత్రించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యకు ఆయుర్వేదంలో మంచి చికిత్స ఉంది. గిలోయ్ జ్యూస్ ఇందుకు చాలా దోహదపడుతుంది. పీసీఓడీ, పీసీఓఎస్ ప్రభావం గర్భిణీ మహిళలపై పడుతుంది. జీవనశైలిలో మార్పు తీసుకొస్తే నియంత్రించవచ్చు.ముఖ్యంగా 16-35 ఏళ్ల మహిళలపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఓవరీలో క్రాంప్స్ కారణంగా ఈ సమస్య ఉత్పన్నమౌతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలు పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యను ఎదుర్కొంటుంటారు. తిప్పతీగ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. జ్వరానికి మేలు చేస్తుంది. జ్వరం, దగ్గు, జలుబును త్వరగా తగ్గేలా చేస్తుంది. తిప్పతీగ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాదు..తిప్పతీగ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. తిప్పతీగ రసం శరీరం నుండి విషాన్ని కూడా తొలగిస్తుంది.

# రాత్రిపూట కనిపించే రక్తపోటు లక్షణాలు ఇవే.. వీటిని లైట్ తీసుకోకండి..!

రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది చాలా మందికి ఉన్న సమస్య. రక్తం బలంగా గుండె నుంచి బరువుగా నాళాల్లోకి పుంజుకోవడాన్ని రక్తపోటు అంటారు. రక్తపోటు పెరిగిపోతే గుండెపోటు, మెదడు రక్తస్రావం (బ్రెయిన్ స్ట్రోక్), మూత్రపిండ సమస్యలు వంటి తీవ్రమైన వ్యాధులు రావచ్చు. అందుకే రక్తపోటు పెరుగుదలకు సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలు ఉంటాయి. అవి మీకు రాత్రిపూట కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి. ఆ లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రపోవడంలో ఇబ్బంది పడటం అనేది చాలా సాధారణమైన విషయం కాదు. నిద్ర తీసుకోవడం చాలా అవసరం. రక్తపోటు పెరిగినప్పుడు శరీరంలో ఒత్తిడి ఎక్కువగా ఉండి.. మనస్సు ప్రశాంతంగా ఉండదు. దాంతో నిద్రలో అంతరాయం కలుగుతుంది. రాత్రిపూట కనీసం 6 నుంచి 7 గంటలు నిద్ర పొందడం అవసరం. మీరు తరచుగా నిద్రలేమితో బాధపడితే.. అది రక్తపోటు పెరుగుతున్న సంకేతం కావచ్చు. రాత్రి సమయంలో తలనొప్పి ఎక్కువగా రావడం గమనించారా..? ఇది కేవలం సాధారణ తలనొప్పి కాదు.. అది తీవ్రమైన రక్తపోటు కారణంగా వస్తుండవచ్చు. తలనొప్పి చాలా తీవ్రమైనదైతే అది రక్తనాళాల్లో ఒత్తిడి ఎక్కువై గుండెకు, మెదడుకు హానికరమవుతుందని సూచిస్తుంది. ప్రతి రోజూ ఇది ఎదురవుతుంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి. రాత్రిపూట చేతులు లేదా కాళ్లలో మంటగా ఉండటం, బిగుసుకుపోయినట్టు అనిపించడం కూడా రక్తపోటు పెరిగినప్పుడు కనిపించే లక్షణాలుగా ఉండొచ్చు. ఇది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కలగవచ్చు. చర్మంలో మార్పులు కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీవితంలో ఒత్తిడి అనేది సాధారణమే. కానీ అది ఎక్కువగా ఉంటే సమస్య. రాత్రిపూట ప్రశాంతంగా ఉండలేకపోవడం, మానసికంగా ఆందోళన చెందడం అలవాటు అయితే రక్తపోటు పెరిగే అవకాశం ఎక్కువ. ఒత్తిడి అధికంగా ఉంటే రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తుంది. మీరు ఎక్కువసేపు కుర్చీలో కూర్చొని ఉన్నా లేదా శరీరం కదలకుండా చాలా సేపు గడిపినా పాదాల్లో వాపు రావడం సహజమే. కానీ ఈ వాపు రాత్రి పూట ఎక్కువగా కనిపిస్తే అది రక్తపోటు కారణంగా ఉండే అవకాశముంది. రక్తప్రసరణ బాగా జరగకపోవడం వల్ల శరీరానికి అవసరమైన రక్తం సరిగ్గా చేరక వాపు వస్తుంది. ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నవిగా తీసుకోవడం కాదు. తప్పకుండా డాక్టర్ ను కలిసి చూపించాలి.

# పెరిగిన బంగారం, వెండి ధరలు

## జూన్ 22న తెలుగు రాష్ట్రాల్లో ఎంతంటే

## పెరిగిన బంగారం, వెండి ధరలు

## ఏపీ, తెలంగాణలో ధరలు ఎలా ఉన్నాయంటే



దేశీయ మార్కెట్‌లో సోమవారం బంగారం ధరలు మరోసారి స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో జరుగుతున్న పరిణామాలు, డిమాండ్ పెరుగుదలతో పాటు పెట్టుబడిదారుల ఆసక్తి కారణంగా పసిడి ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి.క్యాప్స్ గోల్డ్ వెబ్‌సైట్ వివరాల ప్రకారం, సోమవారం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,50,270గా నమోదైంది. గత ట్రేడింగ్ సెషన్‌లో ఈ ధర రూ.1,49,600గా ఉండగా, ఒక్కరోజులోనే రూ.670 మేర పెరుగుదల కనిపించింది. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, ప్రొద్దుటూరు, ముంబయి, బెంగళూరు మార్కెట్లలో కూడా ఇదే ధర కొనసాగుతోంది. నగల తయారీలో విస్తృతంగా ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర కూడా పెరిగింది. ప్రస్తుతం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,34,040గా నమోదైంది. గత ట్రేడింగ్ సెషన్‌లో ఈ ధర రూ.1,37,040గా ఉండగా స్వల్ప మార్పులు కనిపిస్తున్నాయి.బంగారం బాటలోనే వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ప్రొద్దుటూరు మార్కెట్లలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,41,999గా నమోదైంది. గత ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.2,37,190గా ఉండగా, ఒక్కరోజులోనే దాదాపు రూ.4,809 మేర పెరిగింది. పరిశ్రమల డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు ఈ పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులు కొన్ని కీలకమైన విషయాలను గుర్తుంచుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నాణ్యత గుర్తింపు, స్వచ్ఛతను లెక్కించే విధానం మరియు తుది బిల్లుపై అవగాహన ఉండటం ఎంతో అవసరం.

916 హాల్‌మార్క్ ప్రాధాన్యత

**ధ్రువీకరణ :** హాల్‌మార్క్ అనేది బంగారం స్వచ్ఛతకు ప్రభుత్వ పరంగా లభించే అధికారిక గ్యారంటీ.

**22 క్యారెట్ల గుర్తు:** మార్కెట్‌లో '916 హాల్‌మార్క్' ఉన్న బంగారాన్ని 22 క్యారెట్ల నాణ్యమైన ఆభరణంగా గుర్తిస్తారు.

**భవిష్యత్తు ప్రయోజనం :** హాల్‌మార్క్ నగలను కొనుగోలు చేయడం వల్ల మోసపోయే అవకాశం ఉండదు. అలాగే, భవిష్యత్తులో వాటిని తిరిగి విక్రయించినప్పుడు కూడా మంచి రీసేల్ విలువ లభిస్తుంది.

బంగారం స్వచ్ఛతను ఎలా లెక్కిస్తారు

బంగారం నాణ్యతను క్యారెట్లలో కొలుస్తారు. క్యారెట్ విలువ పెరిగేకొద్దీ స్వచ్ఛత పెరుగుతుంది. 24 క్యారెట్ల బంగారం : ఇది 99.9% అత్యంత స్వచ్ఛమైన బంగారం. అయితే, ఇది చాలా మెత్తగా ఉండటం వల్ల దీనితో నేరుగా ఆభరణాలను తయారు చేయలేరు. అందుకే దీనిని బంగారు నాణేలు, బిస్కెట్లు మరియు బార్ల రూపంలో పెట్టుబడుల కోసం ఉపయోగిస్తారు.

**22 క్యారెట్ల బంగారం :** ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారాన్నే వాడతారు. ఈ బంగారానికి కొంత శాతం ఇతర

**తుది బిల్లును ప్రభావితం చేసే అంశాలు**

మార్కెట్‌లో రోజూ ప్రకటించే ధరలు కేవలం ప్రాథమిక బంగారం ధరలు మాత్రమే. వినియోగదారులు కొనేటప్పుడు చెల్లించే తుది బిల్లులో క్రింది అదనపు ఖర్చులు చేరతాయి.

**తయారీ కూలి :** నగల డిజైన్‌ను ఆధారంగా ఈ ఛార్జీలు ఉంటాయి.

**తరుగు :** నగలను తయారు చేసేటప్పుడు పోయే నష్టం.

**పన్నులు :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం వర్తించే జీఎస్‌టీ

**ఫీజులు :** హాల్‌మార్కింగ్ కోసం వసూలు చేసే నామమాత్రపు రుసుము.

తయారీ ఛార్జీలు, తరుగు రేట్లు అనేవి ప్రతి దుకాణంలో భిన్నంగా ఉంటాయి. అందుకే బిల్లును పూర్తిగా పరిశీలించిన తర్వాతే డబ్బులు చెల్లించాలి. అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల బంగారం, వెండి ధరలు రోజూ మారుతుంటాయి. కొనుగోలుకు వెళ్లే ముందు తాజా ధరలను సరిచూసుకోవాలి. ఎల్లప్పుడూ 916 హాల్‌మార్క్ ఆభరణాలనే ఎంచుకోవడం సురక్షితమైన నిర్ణయం.

# ఉద్యోగులను తొలగించి రోబోల నియామకం

## జనరల్ మోటార్స్‌పై కార్మిక సంఘాల ఫైర్

## డెట్రాయిట్ ప్లాంట్‌లో వెయ్యికి పైగా ఉద్యోగాలకు జీఎం కోత

## వారి స్థానంలో 50 కొత్త రోబోలను నియమించిన సంస్థ

## కంపెనీ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన కార్మిక సంఘాలు

## పోటీతత్వం, భద్రత కోసమే ఈ చర్యలన్న జనరల్ మోటార్స్




ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం జనరల్ మోటార్స్ (జీఎం) తీసుకున్న ఓ నిర్ణయం తీవ్ర వివాదాస్పదంగా మారింది. అమెరికాలోని డెట్రాయిట్‌లో ఉన్న తమ ప్రధాన అసెంబ్లీ ప్లాంట్‌లో వెయ్యి మందికి పైగా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో 50 కొత్త రోబోలను రంగంలోకి దించింది. మానవ కార్మికుల స్థానంలో యంత్రాలను నియమించడంపై కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.మిచిగాన్‌లోని 'ఫ్యాక్టరీ జీరో' ప్లాంట్‌లో ఈ కొత్త రోబోలను ప్రవేశపెట్టారు. వీటిని 'కోబోట్స్' (కొలాబరేటివ్ రోబోట్స్) అని పిలుస్తున్నారు. అసెంబ్లీ లైన్‌లో మిగిలిన సిబ్బందితో కలిసి ఇవి వాహనాల బాడీ ప్యానెల్స్‌ను అమర్చే పని చేస్తాయి. తమ కార్యకలాపాల్లో అధునాతన టెక్నాలజీని తీసుకురావడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని జీఎం ప్రతినిధి కెవిన్ కెల్లీ తెలిపారు. "పోటీలో నిలదొక్కుకోవడానికి, కార్మికుల భద్రత, పని సౌలభ్యం మెరుగుపరచడానికి ఈ కోబోట్‌లు అవసరం. మా బృందంతో కలిపి వీటిని వినియోగిస్తున్నాం" అని ఆయన వివరించారు.అయితే, జీఎం వాదనను యునైటెడ్ ఆటో వర్కర్స్ (యూఏడబ్ల్యూ) లోకల్ 22 యూనియన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది పూర్తిగా ఉద్యోగుల పొట్టకొట్టడమేనని యూనియన్ అధ్యక్షుడు జేమ్స్ కాటన్ ఆరోపించారు. "వెయ్యి మందికి పైగా ఉద్యోగులను తొలగించిన తర్వాత ప్లాంట్‌లోకి రోబోలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇదే భవిష్యత్తు అని కంపెనీ చెబుతోంది. అదే నిజమైతే వారు ప్రజల నుంచి ఉద్యోగాలను లాగేసుకుంటున్నారు" అని ఆయన అన్నారు. తమ ప్లాంట్లలో కోబోట్‌లను ఏర్పాటు చేయడం పట్ల తీవ్ర అసహనంతో ఉన్నామని కాటన్ స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. జనరల్ మోటార్స్ ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికీ ఈ తొలగింపులు చేపట్టడం గమనార్హం. 2026 మొదటి త్రైమాసికంలో కంపెనీ ఏకంగా 4.25 బిలియన్ డాలర్ల లాభాలను ఆర్జించింది. ఇది గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 22 శాతం అధికం కావడం విశేషం. ఇంత భారీ లాభాలు గడిస్తున్న సమయంలో ఉద్యోగులను తొలగించి రోబోలను నియమించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు ఆటోమేషన్‌తో భవిష్యత్తుకు సిద్ధమవుతున్నామని జీఎం చెబుతుండగా, మరోవైపు ఇది తమ ఉపాధిని దెబ్బతీస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చమురు దిగుమతుల్లో భారత్ దూకుడు

## మళ్లీ రష్యానే టాప్

## అమెరికా నుంచి భారీగా తగ్గిన కొనుగోళ్లు

## రష్యా, యూఏఈ నుంచి చమురు దిగుమతుల్ని భారీగా పెంచిన భారత్

## ఇప్పటికీ అతిపెద్ద సరఫరాదారుగా రష్యానే-యూఏఈ నుంచి కూడా రికార్డు స్థాయిలో పెరిగిన చమురు కొనుగోళ్లు



అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో హర్మూజ్ జలసంధి పూర్తి స్థాయిలో తిరిగి తెరుచుకుంటోంది. దీంతో ఇప్పటికే గల్ఫ్ దేశాల నుంచి చమురు సరఫరా జరుగుతోంది. చమురు రవాణాకు ప్రపంచవ్యాప్తంగా హర్మూజ్ జలసంధి కీలకంగా ఉంది. ఈ క్రమంలోనే హర్మూజ్ పూర్తి స్థాయిలో సాధారణ స్థితికి వచ్చే లోపే భారత్ చమురు సరఫరాను భారీగా పెంచుతోంది. తన ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. జూన్ నెలలో రష్యా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖాూజు) నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను గణనీయంగా పెంచినట్లు తాజా గణాంకాలు వెల్లడించాయి. గల్ఫ్ ప్రాంతంలో సరఫరా అంతరాయాల నేపథ్యంలో భారత రిఫైనరీలు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.మారిటైమ్ అండ్ కమొడిటీ ఇంటెలిజెన్స్ సంస్థ కెప్లర్ ఈ గణాంకాల్ని వెల్లడించింది. జూన్ 1 నుంచి 19 వరకు భారత్ రోజుకు సగటున 26.6 లక్షల బ్యారెళ్ల రష్యా క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంది. మే నెలలో ఇది కేవలం 19.1 లక్షల బ్యారెళ్లుగానే ఉంది. జూన్‌లో ఈ లెక్కన భారీ స్థాయిలో పెరిగిందని చెప్పొచ్చు. దీంతో రష్యా మరోసారి భారతదేశానికి అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది.యూఏఈ నుంచి కూడా భారత్ రోజుకు 6.36 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంది. మే నెలలో ఇక్కడ రికార్డు స్థాయిలో 6.44 లక్షల బ్యారెళ్లుగా ఉండగా ఇక్కడ కాస్త తగ్గిందని చెప్పొచ్చు. అయినా ప్రస్తుత పరిస్థితుల్లో ఇది ఎక్కువేనని తెలుస్తోంది. ఇక వెనిజువెలా నుంచి రోజుకు 2.09 లక్షల బ్యారెళ్ల ముడి చమురు దిగుమతి కావడంతో ఈ దేశం భారత్‌కు నాలుగో అతిపెద్ద చమురు సరఫరాదారుగా అవతరించింది. సౌదీ అరేబియా రోజుకు 3.84 లక్షల బ్యారెళ్ల చమురును భారత్‌కు ఎగుమతి చేసి మూడో స్థానంలో ఉంది.

### అమెరికా నుంచి మరీ ఇలా ఏంటి

ఇక్కడ రష్యా, యూఏఈ, సౌదీ అరేబియా, వెనిజువెలా నుంచి భారత్ చమురు రికార్డు స్థాయిలో దిగుమతి చేసుకోగా మరోవైపు అమెరికా నుంచి మాత్రం కొనుగోళ్లను తగ్గించింది. మే నెలలో అమెరికా నుంచి రోజుకు 2.52 లక్షల బ్యారెళ్ల చొప్పున ముడి చమురు దిగుమతి చేసుకోగా జూన్ నెలలో ఇది 91 వేల బ్యారెళ్లకు పడిపోయింది.ప్రపంచ చమురు వినియోగంలో దాదాపు 20 శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే రవాణా జరుగుతుంది. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేయడంతో ప్రపంచ చమురు మార్కెట్లలో తీవ్ర సంక్షోభం నెలకొంది. సౌదీ అరేబియా సహా కువైట్, ఇరాక్, ఖతార్, యూఏఈ తదితర గల్ఫ్ దేశాల నుంచి క్రూడ్ ఆయిల్ ఎగుమతులకు ప్రధాన మార్గం హర్మూజే కావడంతో సరఫరాలపై గణనీయ ప్రభావం పడింది. అమెరికా- ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత పరిస్థితి కాస్త మెరుగుపడ్డప్పటికీ పూర్తి స్థాయిలో సాధారణ స్థితికి చేరుకోలేదు.

### 88 శాతం చమురు దిగుమతులపైనే

ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే భారత్ మూడో అతిపెద్ద ఇంధన దిగుమతిదారుగా ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగించే ముడి చమురులో దాదాపు 88 శాతం, ఇంకా సహజ వాయువులో (నాచురల్ గ్యాస్) దాదాపు 50 శాతం, ఎల్పీజీలో 65 శాతం వరకు భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. హర్మూజ్ సంక్షోభానికి ముందు చూస్తే గల్ఫ్ దేశాల నుంచే భారత్‌కు సగం వరకు చమురు, మూడింటి రెండొంతుల మేర ఎల్ఎన్‌జీ, దాదాపు 90 శాతం ఎల్పీజీ సరఫరా అయ్యేది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో ఏ చిన్న ఉద్రిక్తతలు నెలకొన్నా భారత్‌పై భారీగా ప్రభావం పడుతుంది.ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత ఇతర చాలా దేశాల నుంచి ఆంక్షల కారణంగా రష్యా తన చమురును డిస్కౌంట్‌లో విక్రయిస్తోంది. భారత్ ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంది. తక్కువ ధరకు లభించడం సహా నిరంతర సరఫరా అందుబాటులో ఉండటంతో రష్యా నుంచి భారత్ దిగుమతుల్ని భారీగా పెంచుకుంది. కెప్లర్ సీనియర్ మేనేజర్ సుమిత్ రిటోలియా ప్రకారం జూన్ నెలలో రష్యా నుంచి చమురు దిగుమతులు రోజుకు 23.5 లక్షల బ్యారెళ్లను దాటే అవకాశం ఉంది.

# హర్మూజ్ జలసంధి బంద్

## మళ్లీ ఎగబాకిన చమురు ధరలు

## జలసంధిని మళ్లీ మూసేసిన ఇరాన్

## ఆసియా ట్రేడింగ్‌లో భారీగా పెరిగిన చమురు ధరలు

## కాల్పుల విరమణను అమెరికా, ఇజ్రాయెల్ ఉల్లంఘించాయన్న ఐఆర్‌జీసీ

## ఒక్క రోజులో 26 నుంచి 5కు పడిపోయిన జలసంధి గుండా వెళ్లే నౌకల సంఖ్య



అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన 'హర్మూజ్ జలసంధి'ని ఇరాన్ తిరిగి మూసివేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రపంచ చమురు మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. సోమవారం ఉదయం ఆరంభమైన ఆసియా మార్కెట్ ట్రేడింగ్‌లో ముడిచమురు ధరలు నింగిని తాకాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన 'బ్రెంట్ క్రూడ్' ఫ్యూచర్స్ సుమారు 1.24 శాతం మేర పెరిగి బ్యారెల్‌కు 81.04 డాలర్ల (గరిష్టంగా82.30 డాలర్లు)కు చేరుకోగా, అమెరికాకు చెందిన డబ్ల్యూటీఐ క్రూడ్ ఏకంగా 2.53 శాతం పెరిగి 77.77 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న స్విట్జర్లాండ్ శాంతి చర్చల ప్రక్రియపై ఈ పరిణామం తీవ్రమైన అనిశ్చితిని, నీలినీడలను కమ్మేలా చేసింది.లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు జరుపుతున్న దాడులను అమెరికా అండతో సాగుతున్న తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనలుగా ఇరాన్ పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ సైనిక విభాగం 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్' (ఐఆర్‌జీసీ) జలసంధిని పూర్తిగా మూసివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటన ప్రభావం క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తోంది. అంతకుముందు రోజు శనివారం ఈ జలసంధి గుండా 26 వాణిజ్య నౌకలు ప్రయాణించగా, ఆదివారం నాటికి ఆ సంఖ్య కేవలం 5 నౌకలకే పడిపోయినట్లు అంతర్జాతీయ షిప్పింగ్ డేటా వెల్లడించింది. ప్రపంచవ్యాప్త ముడిచమురు వినియోగంలో ఐదో వంతు వాటా ఒక్క హర్మూజ్ జలసంధి నుంచే సరఫరా అవుతుండటం, దీనికి తోడు భారీగా ఎల్ఎన్‌జీ గ్యాస్ ఎగుమతులు కూడా ఇక్కడి నుంచే జరుగుతుండటంతో ఈ ప్రాంతంలో చిన్న అంతరాయం ఏర్పడినా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది.గత ఏప్రిల్ నెలలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరో 60 రోజుల పాటు పొడిగించి, మరింత విస్తృతమైన దౌత్య చర్చలు జరపాలని భావించిన తరుణంలో ఈ సంక్షోభం ముదిరింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆదివారం ఇరాన్ ఉన్నతాధికారులతో నేరుగా ప్రాథమిక చర్చలు జరిపారు. మరోవైపు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం చర్చలు విఫలమైతే ఇరాన్‌పై తిరిగి కఠినమైన సైనిక చర్యలు ఉంటాయని హెచ్చరించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. నౌకలు తమ ట్రాన్స్‌పాండర్లను ఆఫ్ చేసి ప్రయాణించే అవకాశం ఉన్నందున వాస్తవ రవాణా గణాంకాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నప్పటికీ.. మార్కెట్ నిపుణులు మాత్రం రాబోయే రోజుల్లో చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని, తాజా అప్‌డేట్ల కోసం అంతర్జాతీయ ఫైనాన్షియల్ మార్కెట్లను నిశితంగా గమనించాలని సూచిస్తున్నారు.


# మీ దగ్గర "క్రెడిట్ కార్డు" ఉందా

## ఈ విషయాలు తెలుసుకోకపోతే అప్పుల్లోకే!

## 'క్రెడిట్ కార్డు' వాడుతున్నారా

## వీటి గురించి తప్పక తెలుసుకోవాల్సిందే అంటున్న నిపుణులు!

ప్రస్తుతం క్రెడిట్ కార్డుల వినియోగం పెరిగిపోయింది. ఒకరొకరు రెండు మూడేసి కార్డులను తీసుకుంటున్నారు. అయితే, వీటి వాడకంలో చాలా మందికి పూర్తి అవగాహన లేకపోవడం వల్ల కొన్ని మిస్టేక్స్ చేస్తున్నారు. దాంతో సక్రమంగా వాడనివారు అప్పుల ఊబిలో చిక్కుకుపోతున్నారు. అందుకే, క్రెడిట్ కార్డులు వాడుతున్నవారు వార్షిక రుసుముల నుంచి క్రెడిట్ కార్డు ఈఎంఐ వరకు కొన్ని విషయాల గురించి తప్పక తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే క్రెడిట్ కార్డు వాడకంలో ఇబ్బందులు ఎదురుకావని చెబుతున్నారు. ఇంతకీ అవేంటి వాటి ఉపయోగం ఏంటనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.క్రెడిట్ కార్డు బిల్లును డ్యూ డేట్‌కి ముందు కంప్లీట్‌గా లేదా కొంతైనా కట్టకపోతే, మిగిలిన మొత్తంపై పడే వార్షిక వడ్డీ రేటును 'ఏపీఆర్' అంటారు. ఈ వార్షిక వడ్డీ రేటులో నార్మల్ వడ్డీతో పాటు ప్రాసెసింగ్ ఫీజు వంటి ఇతర రుసుములు కూడా యాడ్ అయి ఉంటాయి. నార్మల్‌గా ఈ వార్షిక వడ్డీ రేటు 36% నుంచి 42% వరకు ఉంటుంది. క్యాష్ అడ్వాన్స్, కొనుగోళ్లు, బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్, పెనాల్టీలు వంటి వాటికి ఏపీఆర్‌లు వేర్వేరుగా ఉండొచ్చు.క్రెడిట్ కార్డు వాడుతున్నందుకు గానూ ఏటా వసూలు చేసే మొత్తాన్ని 'వార్షిక రుసుము' అంటారు. ఈ రుసుము కొన్ని కార్డులకు ఉండదు. అలాగే, కొన్నింటికి ఒక నిర్దిష్ట మొత్తం ఖర్చు చేస్తే వార్షిక రుసుమును మాఫీ చేస్తారు.మీ దగ్గర ఉన్న క్రెడిట్ కార్డ్‌పై తీసుకోగల గరిష్ఠ మొత్తాన్నే 'క్రెడిట్ లిమిట్' అంటారు. బ్యాంక్ లేదా కార్డ్ జారీ చేసేవారు మీ ఆదాయం, క్రెడిట్ స్కోర్‌ను బట్టి మీ క్రెడిట్ లిమిట్‌ను డిసైడ్ చేస్తారని చెబుతున్నారు నిపుణులు.క్రెడిట్ కార్డ్ బిల్లులో లేట్ పేమెంట్ ఛార్జీలను నివారించడానికి తప్పనిసరిగా కనీస మొత్తం పే చేయాలి. ఇది మొత్తం బకాయిలో ఒక భాగం మాత్రమే అని అర్థం చేసుకోవాలి. నార్మల్‌గా ఈ మొత్తం బ్యాలెన్స్‌లో ఐదు శాతం ఉంటుంది. అయితే మిగిలిన బకాయిని తర్వాత బిల్లుకు యాడ్ చేస్తారు. దానిపై కూడా వడ్డీ పడుతుంది.మీ క్రెడిట్ కార్డ్ బిల్లు జనరేట్ అయ్యే టైమ్ పీరియడ్‌ను "బిల్లింగ్ సైకిల్" అని అంటారు. ఈ కాల వ్యవధి సాధారణంగా 28 నుంచి 31 రోజులు ఉంటుంది. క్రెడిట్ కార్డ్ జారీ చేసే సంస్థ ప్రతి బిల్లింగ్ సైకిల్ ముగింపులో ఒక స్టేట్‌మెంట్‌ను క్రియేట్ చేస్తుంది. అందులో మీ అన్ని కొనుగోళ్లు, మొత్తం బకాయి, కనీస బకాయి, పాత బకాయి, క్యారీ ఫార్వర్డ్ చేసిన బ్యాలెన్స్ వంటివన్నీ నమోదు అవుతాయని చెబుతున్నారు నిపుణులు.గ్రేస్ పీరియడ్ అంటే ఏమిటనగా, మీ క్రెడిట్ కార్డు బిల్లింగ్ డేట్‌కు, చెల్లింపు గడువు తేదీకి(పేమెంట్ డ్యూ డేట్) మధ్య ఉన్న వ్యవధి. ఈ టైమ్‌లో మీరు బిల్లు మొత్తాన్ని పూర్తిగా కడితే, కొనుగోళ్లపై




ఎలాంటి వడ్డీ పడదు. కానీ, కంప్లీట్ బాకీ కట్టకపోతే కొనుగోలు చేసిన రోజు నుంచే ఇంట్రెస్ట్ లెక్కిస్తారు.జీతం వచ్చిన వెంటనే ఈ "7 పనులు" చేయండి! - భవిష్యత్‌లో అప్పులకు 'నో' ఛాన్స్!క్రెడిట్ కార్డ్ బిల్లులో మినిమమ్ అమౌంట్ డ్యూ కూడా కట్టనట్లయితే మీకు జరిమానా విధించే ఛాన్స్ ఉంటుంది. దాన్నే 'ఆలస్య చెల్లింపు రుసుము'గా పేర్కొంటారు. బ్యాంక్, కార్డ్ జారీ చేసిన సంస్థను బట్టి ఆలస్య చెల్లింపు రుసుము అనేది రూ.100 నుంచి రూ.1000 వరకు ఉండొచ్చు.మీరు కార్డు బిల్లు కట్టే కొద్దీ మీ క్రెడిట్ లిమిట్ తిరిగి అందుబాటులోకి వస్తుంది. దీన్నే రివాల్వింగ్ క్రెడిట్‌గా చెబుతారు. ఉదాహరణకు మీ లిమిట్ రూ.2 లక్షలు అయితే రూ.1 లక్ష ఖర్చు చేశారనుకుందాం. అప్పుడు మిగిలేది రూ.1 లక్ష. బిల్లు మొత్తం చెల్లిస్తే లిమిట్ మళ్లీ రూ.2 లక్షలవుతుంది. సగం మాత్రమే చెల్లిస్తే, లిమిట్ అందుకు తగ్గట్టు రూ.1.50 లక్షలే ఉంటుంది.ఇప్పటికే ప్రైమరీ/ స్టాండర్డ్ క్రెడిట్ కార్డు తీసుకున్నవారు అదనంగా మరో కార్డును తీసుకోవడాన్ని 'యాడ్-ఆన్ లేదా సప్లిమెంటరీ క్రెడిట్ కార్డ్' అంటారు. వ్యక్తిగత క్రెడిట్ కార్డులను అందిస్తున్న చాలావరకు సంస్థలు యాడ్-ఆన్ క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. వ్యక్తులు తమ ఫ్యామిలీ మెంబర్స్ కోసం ప్రైమరీ క్రెడిట్ కార్డుకు అదనంగా యాడ్-ఆన్ కార్డును తీసుకోవచ్చు.క్రెడిట్ కార్డు ద్వారా ఏదైనా వస్తువు కొని ఆ బిల్లును వాయిదాల రూపంలోకి మార్చుకోవడాన్ని "జువీ×" అంటారు. బ్యాంకు నుంచి లోన్ తీసుకుని వాయిదాల్లో ఎలా చెల్లిస్తారో ఇది కూడా అలాగే పనిచేస్తుంది. కొన్నిసార్లు కొన్నిరకాల కొనుగోళ్లపై వడ్డీ పడుతుంది. కొన్ని కొనుగోళ్లపై నో-కాస్ట్ ఈఎంఐ అనే ఆప్షన్ ఉంటుందని చెబుతున్నారు నిపుణులు.

# 28 ఏళ్లకే పీఎఫ్ నుంచి లక్ష తీస్తే

## రిటైర్మెంట్ వేళ ఎంత నష్టపోతారో తెలుసా

## 28 ఏళ్ల వయసులో పీఎఫ్ నుంచి లక్ష విత్‌డ్రా చేస్తే భారీ నష్టం

## పదవీ విరమణ నాటికి రూ.11.78 లక్షల వరకు కోల్పోయే అవకాశం

ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ఖాతా నుంచి చిన్న వయసులో డబ్బు విత్‌డ్రా చేయడం వల్ల పదవీ విరమణ నాటికి భారీ మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, 28 ఏళ్ల వయసులో ఒక ఉద్యోగి తన పీఎఫ్ ఖాతా నుంచి కేవలం రూ.1 లక్ష విత్‌డ్రా చేస్తే, 60 ఏళ్ల వయసు వచ్చేసరికి దాదాపు రూ.11.78 లక్షల వరకు నష్టపోతారని అంచనా. కాంపౌండింగ్ వడ్డీ ప్రయోజనాన్ని కోల్పోవడమే దీనికి ప్రధాన కారణం.ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) అందించే ఈ పథకంలో జమ అయ్యే డబ్బుపై ఏటా వడ్డీ లభిస్తుంది. ప్రస్తుతం ఇది సుమారు 8.25%గా ఉంది. 'మనీకంట్రోల్' కథనం ప్రకారం, పీఎఫ్ ఖాతాలోని డబ్బును ఎక్కువ కాలం కొనసాగించడం వల్ల చక్రవడ్డీతో పదవీ విరమణ నాటికి భారీ నిధి సమకూరుతుంది. మధ్యలో డబ్బు తీయడం వల్ల ఆ మొత్తంపై భవిష్యత్తులో వచ్చే వడ్డీని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుంది.ఉద్యోగులు తమ జీతంలో కొంత భాగాన్ని, యాజమాన్యం మరికొంత భాగాన్ని ఈపీఎఫ్ ఖాతాలో జమ చేస్తాయి. వైద్య ఖర్చులు, ఇంటి నిర్మాణం, నిరుద్యోగం వంటి ప్రత్యేక పరిస్థితుల్లో డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, అత్యవసరం అయితే తప్ప పీఎఫ్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఐదేళ్ల సర్వీస్ పూర్తికాకముందే డబ్బు విత్‌డ్రా చేస్తే పన్ను కూడా చెల్లించాల్సి రావచ్చు.అత్యవసర ఆర్థిక అవసరాలకు వ్యక్తిగత రుణాలు లేదా ఇతర మార్గాలను అన్వేషించాలని, పదవీ విరమణ భద్రత కోసం ఉద్దేశించిన పీఎఫ్ నిధిని కాపాడుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఉద్యోగం మారినప్పుడు పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేయకుండా, కొత్త కంపెనీకి బదిలీ చేసుకోవడం వల్ల కాంపౌండింగ్ ప్రయోజనాలు నిరంతరాయంగా కొనసాగుతాయి.



# చంచల్‌గూడ జైలుకు ప్రభాస్.. ‘స్పిరిట్’ కీలక షెడ్యూల్ షురూ!

రెబల్ స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ ‘స్పిరిట్’ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన షెడ్యూల్ ఆదివారం నుంచి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో హీరో ప్రభాస్ స్వయంగా పాల్గొనబోతున్నట్లు సమాచారం. కథలో ఎంతో కీలకమైన సన్నివేశాలను ఈ జైలు లొకేషన్‌లో చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. హై వోల్టేజ్ డ్రామా, యాక్షన్ సీక్వెన్స్‌లుగా సాగే ఈ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని ఇండస్ట్రీ టాక్. సందీప్ రెడ్డి వంగా మార్క్ మేకింగ్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్ పూర్తవగానే ప్రస్తుత షూటింగ్ ఫేజ్ ముగుస్తుంది. వెంటనే ఎలాంటి బ్రేక్ లేకుండా తర్వాతి షెడ్యూల్‌ను మొదలుపెట్టేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ‘స్పిరిట్’పై ప్రభాస్ ఫ్యాన్స్‌లో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.



# ‘సింగ్ గీతం’కు ఫ్యామిలీ ఆఫర్.. తెలంగాణ మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర తగ్గింపు!

లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 61వ చిత్రంగా తెరకెక్కిన ‘సింగ్ గీతం’ సినిమా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్య ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మేకర్స్ తెలంగాణలోని మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.200గా ఉన్న టికెట్ ధరను రూ.175కు తగ్గించారు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు సినిమా మరింత అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకు పలువురు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా, తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సపోర్ట్ చేస్తూ ప్రమోట్ చేశారు. ఈ పాజిటివ్ ఎండార్స్‌మెంట్స్, టికెట్ ధర తగ్గింపు వీక్ డేస్‌లో సినిమా వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి. ఈ చిత్రంలో శాలిని కొండెపూడి, నివేదా పేతురాజ్, శివన్నారాయణ, బెనర్జీ, తులసి శివమణి, అగు స్టాన్లీ చియెడోజీ కీలక పాత్రల్లో కనిపించారు. విజయ్ దేవరకొండ స్పెషల్ క్యామియోలో మెరిశారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.



# లాభాల్లోకి సామ్ సినిమా.. ‘బంగారం’ వసూళ్లు ఎంతంటే?

చాన్నాళ్ల తర్వాత ‘మా ఇంటి బంగారం’ సినిమాతో వచ్చిన సమంత.. బాక్సాఫీస్ దగ్గర రచ్చ చేస్తోంది. టాక్ ఓ మాదిరిగా వచ్చినప్పటికీ, స్కూల్స్ కూడా తెరిచేసినప్పటికీ ఫ్యామిలీ ఈ మూవీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అదంతా కలెక్షన్స్ రూపంలో కనిపిస్తోంది. రెండు రోజుల్లో ఊహించని వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరుస్తోంది. ఇంతకీ ఎన్ని కోట్లు వచ్చాయి? సమంత ప్రధాన పాత్రలో నటించిన సినిమా ‘మా ఇంటి బంగారం’. ఇందులో హీరో ఎవరూ లేరు. నందిని రెడ్డి దర్శకత్వం వహించగా.. సామ్ భర్త రాజ్ నిడిమోరు, స్టోరీ అందించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించారు. విడుదలకు ముందు ఓ మాదిరి హైప్ ఉన్నప్పటికీ థియేటర్లలోకి సినిమా వచ్చిన తర్వాత మంచి వసూళ్లు రాబడుతోంది. తొలిరోజు రూ.13.15 కోట్ల గ్రాస్ రాగా.. రెండు రోజులకు కలిపి రూ.28 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. అంటే రెండో రోజు ఏకంగా దాదాపు రూ.15 కోట్లు వచ్చినట్లే. ఈ నంబర్స్ బట్టి సమంత సినిమా.. తొలి రెండు రోజుల్లోనే లాభాల్లోకి వచ్చేసింది. ఈ సినిమా సక్సెస్ అవడంతో పాటు సమంత జీవితంలోనూ మరో ముందడుగు వేసింది. ప్రస్తుతం ఈమె ప్రెగ్నెన్సీతో ఉంది. శనివారం జరిగిన సక్సెస్ సెలబ్రేషన్‌లో బేబీ బంప్‌తో కనిపించింది. ఈ ఏడాది డిసెంబరులోనే బిడ్డకు జన్మనివ్వబోతుందని కూడా మాట్లాడుకుంటున్నారు. గతేడాది డిసెంబరులో దర్శకుడు రాజ్ నిడిమోరుని సమంత పెళ్లి చేసుకుంది.

# ‘చెన్నై లవ్ స్టోరీ’తో మరో బ్లాక్‌బస్టర్ ఖాయం..



యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం ‘చెన్నై లవ్ స్టోరీ’పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా తిరుపతిలో నిర్వహించిన ‘జిగితార’ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం చేసిన వ్యాఖ్యలు మరింత హాట్ టాపిక్‌గా మారాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కిరణ్ అబ్బవరం, ‘క’ సినిమా మంచి విజయాన్ని సాధించిందని, ‘కె ర్యాంప్’తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నామని, ఇప్పుడు ‘చెన్నై లవ్ స్టోరీ’ కూడా అదే స్థాయిలో విజయాన్ని అందుకుంటుందని పూర్తి నమ్మకంతో చెప్పారు. ‘చెన్నై లవ్ స్టోరీ’లో తన పాత్ర ఇప్పటివరకు చేసిన సినిమాల కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని కిరణ్ తెలిపారు. ఈ సినిమా కథ విన్నప్పుడు తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు గుర్తొచ్చాయని, ఆ కారణంగా ఈ కథతో చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యానని చెప్పారు. ఈ సినిమా నా జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేసింది. చాలా ఎమోషనల్‌గా ఫీలయ్యాను. ప్రేక్షకులు కూడా ఈ కథకు కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను అని కిరణ్ పేర్కొన్నారు.

# బిగ్‌బాస్ 10లోకి జబర్దస్త్ బ్యూటీ

## సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం!



తెలుగు బుల్లితెర ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ‘బిగ్‌బాస్ తెలుగు’ పదో సీజన్‌కు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో, ఇప్పుడు ల్యాండ్‌మార్క్ సీజన్‌గా పదో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. మేకర్స్ వరుస ప్రోమోలు, అప్‌డేట్స్‌తో ఆసక్తిని పెంచుతుండగా, కంటెస్టెంట్ల ఎంపికపై కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం ‘బిగ్‌బాస్ తెలుగు 10’ ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ తొలి వారంలో ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి కూడా సెలబ్రిటీలతో పాటు సామాన్యులకు అవకాశం కల్పిస్తూ ‘అగ్నిపరీక్ష 2’ ద్వారా కంటెస్టెంట్లను ఎంపిక చేయనున్నారు. పదో సీజన్ కావడంతో హౌస్‌లో అనేక సర్‌ప్రైజ్‌లు, కొత్త గేమ్స్, వినూత్న టాస్కులు, భిన్నమైన కాన్సెప్ట్‌లు ఉండనున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ సీజన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే పలువురు టీవీ నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల పేర్లు బిగ్‌బాస్ కంటెస్టెంట్ల జాబితాలో వినిపిస్తున్నాయి. పల్లవి గౌడ, తేజస్విని గౌడ, నందూస్ వరల్డ్ ఫేమ్ నందన, వాసంతి కృష్ణన్ కుటుంబ సభ్యులు, ఎక్స్‌ప్రెస్ హరి, నూకరాజు, రాకింగ్ రాకేష్, జ్యోతి, రాయల్ మెక్ రమణ, శివ్, కడలి సత్యనారాయణ, జబర్దస్త్ వర్ష, వర్షిణి, ప్రభాకర్ లేదా చంద్రహాస్ వంటి పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ జాబితాలో తాజాగా మరో పేరు బలంగా వినిపిస్తోంది. ఆమెనే జబర్దస్త్ లేడీ కమెడియన్ పవిత్ర. జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి పలు కామెడీ షోల ద్వారా మంచి గుర్తింపు సంపాదించుకున్న పవిత్ర ప్రస్తుతం బిగ్‌బాస్ సీజన్ 10లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఒకప్పుడు బ్యూటీ పార్లర్‌లో పనిచేసిన పవిత్ర, తన ప్రతిభతో, కష్టంతో బుల్లితెరపై ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కామెడీ టైమింగ్, ఎనర్జీ, సహజమైన ప్రవర్తనతో ఆమె ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతంలో కూడా పవిత్ర పేరు బిగ్‌బాస్ కంటెస్టెంట్‌గా పలుమార్లు వినిపించింది. అయితే ఈసారి మాత్రం ఆమె హౌస్‌లోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సోషల్ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే బిగ్‌బాస్ టీమ్ ఆమెతో చర్చలు జరిపినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. పవిత్ర నిజంగానే బిగ్‌బాస్ హౌస్‌లోకి అడుగుపెడితే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదని అభిమానులు భావిస్తున్నారు.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176